

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


సోమవారం 9, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు


## 9 నెలల పాలనలో విఫలమైన ప్రభుత్వం



16లో.. సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్

# తూచ్.. ఇది తొండి..!






- చేతులు తడిపి పై అధికారులకు చెబుతారా
- మా అండతో సంపాదించి మాపైనే నిందలేస్తారా
- మద్యం వ్యాపారులపై ఎక్సైజ్ అధికారుల గుస్సా
- ఉన్నతాధికారులకు లీకులు ఇవ్వడంపై ఆందోళన
- మా సత్తా ఏంటో చూపుతామంటూ హెచ్చరికలు
- చీమ కుట్టినట్లు కూడా స్పందించని సిండికేట్లు
- యథేశ్చగా సాగుతున్న అక్రమాలు

**భువనగిరి, ప్రభాతవార్త :** నెలవారీ మామూళ్ళ వ్యవహారం ఇప్పుడు ఎక్సైజ్ శాఖను కుదిపేస్తోంది. మద్యం సిండికేట్ వ్యాపారుల నుంచి ప్రతి నెలా వచ్చే మామూళ్ల లెక్క పైసాతోసహా పై అధికారులకు చేరిపోయింది. ఇంటి గుట్టును రచ్చకీడ్చడంపై స్థానిక అధికారుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. మీ అక్రమాలకు కొమ్ము కాసినందుకు మమ్మల్నే బలిచేస్తారా అంటూ మద్యం వ్యాపారులపై ఓ అధికారి మండిపడినట్లు తెలుస్తోంది. మద్యం విక్రయాల్లో నిబంధనలన్నింటిని ఇన్నాళ్ళకు ఏకరువు పెట్టిన సదరు అధికారి ఏ చిన్న తేడా వచ్చినా సీజ్ చేస్తామని హెచ్చరించినట్లు సమాచారం. అయితే అధికారుల హుకుంను మద్యం వ్యాపారులు తేలిగ్గా తీసుకున్నట్లే కనపబడుతోంది.

2 లో..

# మారిన షెడ్యూల్



2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సుముఖత వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మూడు దశల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఇవ్వడంతో పాటు ఓటర్ల ముసాయిదా జాబితాల విడుదలకు అధికార యంత్రాంగము పనులు ప్రారంభించింది.

- 13న ఓటర్ల ముసాయిదా విడుదల
- 28న తుది జాబితా
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు
- రిజర్వేషన్ల ఖరారులో ప్రభుత్వం

# కర్షకులను కదిలిస్తే కన్నీరే

- కలెక్టర్ ఆదేశాలను ఖాతరు చేయని బ్యాంకర్లు
- పంట రుణాల రెన్యువల్ కోసం రైతులకు తప్పని అరిగోసలు
- బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న అన్నదాతలు
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు




2 లో..

**గుండాల, ప్రభాతవార్త :** దేవుడు వరమిచ్చినా .. పూజారి కరుణించడన్న చందంగా ప్రస్తుత రైతుల పరిస్థితి తయారైంది. ప్రభుత్వం మాఫీ చేసిన పంట రుణాలను రెన్యువల్ చేయడంలో బ్యాంకర్లు సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. గత 15 రోజులుగా జిల్లా పరిధిలోని ఏ బ్యాంకులో చూసినా మాఫీ చేసిన పంట రుణాల కోసం క్యూ కట్టి గంటలకు కొద్దిగా క్యూలైన్‌లో ఉండి పంట రుణాల రెన్యువల్ ధరకాస్తు ఫారాలపై

# తూచ్ ఇది తొండి..!

మొదటి పేజీ తరువాయి

చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇచ్చే మామూళ్ళ వ్యవహారాన్ని ఎలా రచ్చ కిడుస్తారంటూ ఎక్సైజ్ అధికారులు వైన్ షాపు నిర్వహకులపై గుర్రుగా ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు ఎమ్మార్పీ రేట్లను అధిగమించడమే కాకుండా బెల్ట్‌షాపులను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు కూడా తెరవెనుక ఉండి వీరికి సహకరిస్తూ వస్తున్నారు. అయితే మద్యం వ్యాపారుల నుంచి నెలవారీ అందే మామూళ్ల జాబితా ఉన్నతాధికారులకు చేరడంతో వీరి నడుమ ఉన్న స్నేహం బెడిసికొట్టింది. ఎటువంటి తనిఖీలు, దాడులు చేయకుండా ఒకవైపు తమతో రాజీ కుదుర్చుకుంటూనే మరోవైపు నెలవారీ ఇచ్చే మామూళ్ళ చిట్టా వ్యవహారాలను బయటకు ఎలా లీకులు ఇచ్చారని సదరు అధికారులు జిల్లా పరిధిలోని కొంతమంది వైన్‌షాపు నిర్వహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం వైన్‌షాపు నుంచి తెచ్చిన మద్యం బాటిళ్ళను తిరిగి వైన్‌షాపు నిర్వహకులకు అప్పగిస్తున్న సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. తమ శాఖ సిబ్బంది ద్వారా ప్రతి నెల అందుతున్న మామూళ్ళ వ్యవహారాలు సమాచారం రాష్ట్ర స్థాయిలోని ఉన్నతాధికారులకు చేరడంతో ఎప్పుడూ ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని ఎక్సైజ్ అధికారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలను నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖలో కొంతమంది అధికారులు, సిబ్బంది నెలవారీ మామూళ్ళ వైపు దృష్టి సాధిస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లెలో బెల్ట్‌షాపులు కేంద్రంగా కల్తీ మద్యం మాఫియా కొనసాగుతుంది. గతంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి జిల్లాలో గుడుంబా తయారవుతోందన్న రికార్డులు ఉండడంతో, సుమారుగా నాలుగేళ్ళ క్రితం అప్పటి జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులు, ఎక్సైజ్ అధికారులు కలిసి గుడుంబా రహితంగా మార్చారు. ఇటీవల తిరిగి జిల్లాలో కొన్ని గ్రామాల్లో గుడుంబా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. కాగా జిల్లాలో మద్యం అమ్మకాలు పెంచి ఆదాయం రాబట్టేందుకు ఆబ్కారీ అధికారులు ఇస్తున్న అనధికారిక ప్రోత్సాహం కారణంగా ప్రస్తుతం మద్యం ఏరులైపారుతుంది. ఎమ్మార్పీకు మించి అమ్మితే కఠిన చర్యలను ప్రభుత్వం ప్రకటించినా అధికారులు ఆ ఊసే మరిచిపోవడంతో మద్యం బాబులు జేబులు గుల్లవుతున్నాయి. కొన్ని మండలాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారారు. మద్యం సీసాలపై ప్రత్యేకంగా స్టిక్కర్లు అంటించి బెల్ట్‌షాపుల్లో మద్యం దందా కొనసాగుతుంది. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయాలకు సమీపంలోనే ప్రతి డబ్బా కొట్టుల్లో యదేశ్చగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తూ తమ వ్యాపారులను మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిస్తున్నారు. మందుబాబుల ఆగడాలను భరించలేక గత్యంతరం లేక కొంతమంది వ్యాపారస్తులు తమ డబ్బాలో మద్యం అమ్మకాలు జరపడం లేదంటూ ఏకంగా బోర్డులు పెట్టుకోవాల్సిన పరిస్థితులు చోటుచేసుకున్న సంఘటనలు జిల్లాలో లేకపోలేదు. ఆలేరు, భువనగిరి, యాదగిరిగుట్ట, రామన్నపేట, రాయగిరి, మోత్కూరు, రాజాపేట, తదితర పట్టణ కేంద్రాల్లో లైసెన్స్ కలిగిన బార్లను తలపించే తరహాలో అనధికార బార్లను కొనసాగించడమే కాకుండా అక్రమ సిట్టింగులను ఆరు బయటనే కొనసాగుతుండడంతో ఆ దారిగుండా వెళ్తున్న ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. వాస్తవంగా జిల్లా పరిధిలో ఏ గ్రామంలో, ఏ మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలను, డబ్బా కోట్లను చూస్తే బెల్ట్‌షాపులో దర్శనం ఇస్తున్నాయి. ఒక్కొక్క బాటిల్‌కు సుమారుగా 250 పై చిలుకు రూపాయలను ముక్కుపిండి బెల్ట్‌షాపు నిర్వహకులు జబర్దస్తీగా మద్యం ప్రియుల నుంచి గుంజుతున్నారు. వైన్ వ్యాపారులు సొంతంగా ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసి గ్రామాల్లో బెల్ట్‌షాపులపై విచ్చలవిడిగా దాడులు చేయిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా నేరుగా బెల్ట్‌షాపు దుకాణ యజమానుల ఇళ్ళల్లోకి వెళ్ళి నానా భీభత్సం సృష్టిస్తున్నారు. బహిరంగంగా ప్రైవేటు సైన్యం దాడులు చేస్తూ భీభత్సం సృష్టిస్తున్న తమ దృష్టికి తెలియదన్నట్లుగా ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మామూళ్ళ మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు ఈ వ్యవహారంపై కనీసం స్పందించకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే మద్యం విక్రయాల్లో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ఇన్నాళ్ళూ స్పందించని అధికారులు ఇప్పుడు తమ మామూళ్ళ వ్యవహారం లీకు కావడంతో మేమున్నామంటూ హడావుడి చేస్తుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# మారిన షెడ్యూల్

మొదటి పేజీ తరువాయి

ముందుగా ప్రకటించిన ప్రకారం ఈ నెల 6న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించాల్సి ఉండగా షెడ్యూల్ మారుస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 13న ఓటర్ల ముసాయిదా విడుదల చేయనున్నారు. ఈ నెల 28న వార్డుల వారీగా ఓటర్ల తుదిజాబితాను ప్రకటిస్తారు. ఈ మేరకు యంత్రాంగము ఓటర్ల జాబితా రూపొందించే పనిలో ఉన్నారు. పెరిగిన గ్రామ పంచాయతీలను కలిపి నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కొత్త గ్రామ పంచాయతీల ప్రకారం సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలన్నిటికీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగము సిద్ధమవుతుంది. ప్రత్యేక గ్రామపంచాయతీలకు సైతం పాత గ్రామపంచాయతీలతోపాటు ఎన్నికలు నిర్వహించనున్నారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలము ఈ సంవత్సరము జనవరి 31తో ముగిసింది. ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు ఉన్నాయి. అధికారుల పాలనలో సమస్యలు ఉత్పన్నం కావడంతో త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఆరు నెలలు మాత్రమే ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగించాలి. తర్వాత ఎన్నికలు నిర్వహించక తప్పదు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము గ్రామ పంచాయతీల ఎన్నికలను అక్టోబర్, నవంబర్ మాసాల్లో నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఎన్నికల సంఘము మార్చిన షెడ్యూల్ ప్రకారము ఈ నెల 13న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఈ నెల 14 నుండి 21 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. 18న జిల్లా స్థాయిలో 19న మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించి సందేహాలపై అభ్యంతరాలను స్వీకరిస్తారు.

వారితో ఏమైనా అభ్యంతరాలు ఉంటే చర్చిస్తారు. ఈ నెల 26న జిల్లా పంచాయతీ అధికారులు అభ్యంతరాలపై తుది నిర్ణయం తీసుకుంటారు. 28న వార్డుల వారీగా ఓటర్ల తుదిజాబితాను ప్రకటిస్తారు. ఒక్కొక్క వార్డులో 650 మంది ఓటర్లు ఉండేలా ఓటర్ల జాబితాలను రూపొందిస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఓటర్లు ఉంటే అదనంగా మరో పోలింగ్ కేంద్రము ఏర్పాటు చేయక తప్పదు. ఒకే కుటుంబానికి చెందిన వారంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా ఓటర్ల జాబితాలను రూపొందించే పనిలో అధికార యంత్రాంగము నిమగ్నమైంది. ఎన్నికల సంఘం ఓట్ల జాబితాలను రూపొందదించే పనిలో నిమగ్నం కాగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖకారు చేసే పనులు నిమగ్నమైంది. బీసీలు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటున్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పక్షాల్లో బీసీల నాయకులు ఉద్యమిస్తున్న సంగతి తెలిసిందే. ఏ మేరకు అమలు అవుతుందో వేచి చూడాల్సిందే. అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తే మాత్రం బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు జరగడం కష్ట సాధ్యం ప్రభుత్వము ఏమి చేయనుందో చూడాల్సిందే. గ్రామాల్లో మాత్రం ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. వివిధ రాజకీయ నాయకుల్లో గ్రామపంచాయతీ ఎన్నికల చర్చ జరుగుతుంది. ఒకవైపు రిజర్వేషన్లపై చర్చించుకుంటున్నారు. మరోవైపు కొందరు నాయకులు ఎన్నికల్లో ఎపోటటీ చేసేందుకు ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మూడు దశల్లో ఎన్నికలను నిర్వహించేందుకు బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేశారు. ఎన్నికల విధులను నిర్వహించేందుకు సిబ్బందిని నియమించే పనిలో నిమగ్నయ్యారు. వివిధ శాఖల నుండి ఉద్యోగుల హోదాలను బట్టి ఎన్నికల విధులను కేటాయియించనున్నారు. ఎన్నికల సిబ్బంది నియామకం అనంతరం శిక్షణ ఇవ్వనున్నారు. ఒకవైపు ఎన్నికల సంఘం, మరోవైపు ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించాయి. ఎన్నికలు మాత్రమే రెవెన్యూ డివిజన్ల వారీగా నిర్వహించనున్నారు. ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఇప్పటికే మండల పరిషత్, జిల్లా పరిషత్తులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న సంగతి తెలిసిందే. గ్రామపంచాయతీలు కూడా ప్రత్యేక అదికారుల పాలనలో కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వము సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

# కర్షకులను కదిలిస్తే కన్నీరే

సహకార సంఘాల మాత్రం పరిస్థితి మరింత అధ్వానంగా కొనసాగుతుంది. వాస్తవంగా మాఫీ అయిన రైతులందరికి సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి సుమారుగా నెల రోజులు గడిచిపోతున్న కనీసం 50 శాతం మంది రైతులకు కూడా పంట రుణాలు బ్యాంకర్లు ఇవ్వలేని దుస్థితి కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. వాణిజ్య బ్యాంకుల్లో పరిస్థితి మరి దారుణంగా కొనసాగుతుంది. పంట రుణాలు మాఫీ అయిన రైతులు తిరిగి పొందడానికి సంతకాలు చేసి నెలరోజులు గడిచిపోతున్నా తమకు బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదని పలు గ్రామాల రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికే అరుణ దాటిపోయి చేతిలో చెల్లిగా లేక సేజాన కావాల్సిన పెట్టుబడుల కోసం అన్నదాతలు హరిగోసలు పడుతున్నా కనికరం చూపే నాధుడే కరువ్వడంతో ఇటీవల ప్రభుత్వం కొంత ఉపశమనం కలిగించేలా రుణమాఫీ నిధులను విడుదల చేసింది. మాఫీ అయిన రైతులకు సకాలంలో రుణమాఫీ నిధులను విడుదల చేసింది. మాఫీ అయిన రైతులకు సకాలంలో రుణ పంటలు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి బ్యాంకర్లు నిత్యం అన్నదాతలను అరిగోసలు పెట్టిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. యాదాద్రి జిల్లా 17 మండలాల్లో పరిదిలో 421 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ మూడు విడతల్లో 67,049 మంది రైతులకు గాను రూ.538.89 కోట్లు నిదులను రైతుల అప్పు ఖాతాలో జమ చేసింది. రుణమాఫీ నిధులను విడుదల చేసి నెల రోజులు గడిచిపోతున్న మాఫీ అయిన రైతులకు పంట రుణాలను రెన్యువల్ చేయడానికి బ్యాంకులు పెడుతున్న వ్యధలు అన్ని ఇన్ని కావు. గత ప్రభుత్వ హయాంలో సీజన్‌కు ముందే రైతు బంధు పథకం కింద చేతి నిండా పెట్టుబడి సాయం లభించేది. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతు బంధు స్థానంలో రైతు భరోసా పథకాన్ని తెరపైకి తేవడంతో పాటు గతంలో రైతులకు అందే రైతు బందు సహాయాన్ని ఎకరాకు రూ.5వేల నుంచి రూ.7500 చొప్పున అందిస్తామని స్పష్టమైన ప్రకటన చేసింది. నేటికి ఆ పథకం కార్యరూపం దాల్చకపోవడంతో చేతిలో చిల్లిగవ్వ లేక దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి వ్యవసాయాన్ని ముందుకు సాగిస్తున్నారు. చేతి నిండా పెట్టుబడి అందించాలనే బృహత్కర లక్ష్యంతో ప్రభుత్వం రుణమాఫీ నిధులను ఏకకాలంలో నిధులను బ్యాంకులో పంట రుణాలు ఇచ్చిన అప్పు ఖాతాలో జమ చేసి నెలలు గడిచిపోతున్న ఆశించిన స్థాయిలో పంట రుణాల రెన్యువల్ ప్రక్రియ ప్రగతి కనుచూపు మేర కనిపించడం లేదు. ఫలితంగా నిత్యం పంట రుణాలు తమ ఖాతాలో జమ అయ్యాయి లేదా నిర్ధారణ చేసుకోవడానికి నిత్యం బ్యాంకుల చుట్టూ అనేకమంది అన్నదాతలు చెప్పులు అరిగేలా ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. అయినా అన్నదాతల గోస బ్యాంకర్లకు చీమ కుట్టినట్లుగా కనిపించడం లేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ సాక్షాత్తు జిల్లా స్థాయిలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్యాకంర్ల సమావేశం నిర్వహించి పంట రుణాలను సకాలంలో రైతులకు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలోనే బ్యాంకర్లు మాత్రం పంట రుణాలను రెన్యువల్ చేయకపోతుండడంతో నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించలేకపోతున్నారు. ఇదేమిటని కొంతమంది రైతులు బ్యాంకులను ప్రశ్నిస్తే మీరు పంట రుణాలు పొందినప్పుడు తీసుకున్న అప్పు ఖాతాల నెంబర్ల సిరీస్‌లు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయని, ప్రస్తుతం మీరు పంట రుణాలు పొందే అప్పు ఖాతాల నెంబర్లు కొత్త నెంబర్లు సూర్యాపేట నుంచి రావాల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతుందని ప్రస్తుతం తాము ఏమి చేయలేమని చేతులు దులుపుకుంటున్నారని వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తిపోస్తున్నారు. మాఫీ అయినా రైతులకు కొత్త రుణాలు పుట్టక ఒక వైపు రైతు బంధు స్థానంలో ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చిన రైతు భరోసా స నిదిలో విడుదల గాక మరోవైపు దిక్కుతోచని సుడిగుండంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో కొనసాగుతున్న సహకార సంఘాల్లో పంట రుణాలు పొందడానికి రైతులు పడుతున్న వ్యథలు అన్ని అన్ని కావు. మాఫీ అయిన పంట రుణాలను తిరిగి పొందడానికి సహకార సంఘాల్లో ఆన్‌లైన్ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, పాన్‌కార్డులతో పాటు మీసేవా కేంద్రాల నుంచి 1బీ, పహానీలు ఈసీలతో పాటు కేవైసీలను నేరుగా రుణాలు ఇచ్చే బ్రాంచ్ పరిధలోకి వెళ్ళి సంతకాలు చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇలా చేసిన రైతులకు మరో సమస్య వెంటాడుతుంది. రైతులు పూర్తి చేసి బ్యాంకులకు ఇచ్చిన పట్టాదారుల పుస్తకంలో ఉన్న భూమి వివరాలు బ్యాంకులు చేసే చార్జ్ క్రియేషన్ ఆన్‌లైన్‌లో వివరాలు సరిపోతే తప్ప పంట రుణాలు మాఫీ జరగని పరిస్థితులు క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. వీటితో పాటు ధరణి పోర్టల్ ద్వారా రైతులకు అందిన పట్టాదారు పాసుపుస్తకాలను సైతం సహకార కేంద్రాల్లో తాకట్టు పెట్టాల్సిన నిబంధనల దుస్థితి నెలకొన్నది. అదే వాణిజ్య బ్యాంకులు ఎటువంటి చార్జి క్రియేషన్, రైతుల పట్టదారు పాస్‌పుస్తకాలు లేకుండానే రుణాలను పంపిణీ చేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 21 సహాకార సంఘాల్లో సిబ్బంది కొరత మూలంగా రుణమాఫీ ప్రక్రియ నత్తనడకన సాగుతుంది. కేవలం రోజుకు 10 నుంచి 20 మంది రైతులకు సంబంధించిన రైతుల చార్జీ క్రియేషన్ పూర్తవుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క సహకార సంఘంలో సుమారు 500 నుంచి 1500ల మంది రైతులకు ఇటీవల ప్రభుత్వం మాఫీ చేసిన రుణమాఫీ జాబితాలో చోటు దక్కింది. కనీసం 50 శాతం మంది రైతులకు సైతం ఇప్పటి వరకు రుణమాఫీ నిధులను పంపిణీ చేయలేదన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన డిసెంబర్ 9, 2023 లోపు జిల్లా పరిధిలోని 21 సహకార సంఘం కేంద్రాల పరిధిలో సుమారు 16,709 మంది రైతులు రుణాలు పొందినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో ఇటీవల ప్రభుత్వం మాఫీ చేసిన మూడు విడతల్లో 10,578 మంది గాను సుమారు రూ.6167లక్షల రుణమాఫీ నిధులు మాఫీ జరిగినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. కాగా ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ పరిధిలోని 107 సహకార కేంద్రాల పరిధిలో సుమారుగా 89,888 మందిరి రుణమాఫీ మంజూరయ్యే జాబితాలో అర్హులై ఉన్నారని ప్రభుత్వాన్ని నివేదికలు పంపించగా ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రూ.2లక్షలోపు రుణమాఫీ అయిన రైతుల సంఖ్య 52,708 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కంటి తుడుపు చర్యగా సాగుతున్న రుణాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసి రైతులకు చేతులు నిండా పెట్టుబడి సాయం అందేలా ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# కన్నుల పండుగగా గణేష్ ఉత్సవాలు ప్రారంభం





చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ ప్రాంతంలో వినాయక చవితి పర్వదినాన్ని శనివారం కన్నుల పండగ.. భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వాడ వాడలో గణనాధుల ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవాలతో ప్రతి గ్రామంలో సందడి నెలకొంది. చౌటుప్పల్ పట్టణంలో గణేష్ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా పూజలు జరిపారు. తొమ్మిది రోజుల పాటు జరుపు ఉత్సవాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలో 200 విగ్రహాలను ప్రతిష్టించారు. మండల వ్యాప్తంగా 500కు పైగా విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్థానిక గాంధీపార్కులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ విగ్రహానికి వేద పండితు పెద్ది సుధాకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గావించారు. అదే విధంగా రామాలయం ముందు స్నేహ యూత్, రత్నానగర్, విద్యానగర్, రుద్రమాదేవి సంఘం, ఆర్యవైశ్య సంఘం, పాటిమీది భక్తాంజనేయ స్వామి ఆలయంలో, వలిగొండ రోడ్డులోని కెపిఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా రాంనగర్‌లో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చెవ్వగోని వెంకటేశం, వర్కాల కుమార్, తోర్పునూరి బాబు, చెర్కు అశోక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో రామాలయం అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బొంగు జంగయ్యగౌడ్, మంచికంటి భాస్కర్‌గుప్తా, ప్రశాంతి, శ్రీధర్, బొడిగె బాలక్రిష్ణ, మొగుదాల రమేష్‌గౌడ్, ఊడుగు శ్రీనివాస్, చెర్కు శ్రీను, కళ్లెం నాగరాజు, ఉష్కాగుల వెంకటేశం, రవి, ఎర్రసాని శ్రీను, వర్కాల వెంకటేశం, చెర్కు రాము తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయండి



బీబీనగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బునాదిగాని కాలువను అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు పూర్తి చేయాలని, మూసీ విషపూరిత నీళ్లకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10,11 తేదీల్లో అడ్డగూడూరు మండలం నుంచి భువనగిరి కలెక్టరేట్ వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే మోటార్ సైకిల్ యాత్రకు రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం బీబీనగర్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం ఎరుకలి భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నీటితో ఈ ప్రాంత రైతులు అల్లాడుతున్నా రన్నారు. పాలకులు మారినా మూసీ కాలుష్యం ప్రక్షాళన జరుగడం లేదన్నారు. 2006లో బునాదిగాని కాలువకు శంకుస్థాపన చేస్తే 18 ఏళ్ల గడిచినా పూర్తి స్థాయిలో నేటికీ పూర్తి కాలేదన్నారు. అసంపూర్తిగా ఉన్న 64.64 కాలువ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్‌రెడ్డి, సందెల రాజేష్, బాలబోయిన జంగయ్య, బందారు శ్రావణ్, యాదమ్మ, ఈశ్వర్ తదితరులున్నారు.

## దండుమల్కాపురంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేవ శ్యామ్‌సుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు వినాయకుడి కృపా కటాక్షాలు కలగాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, మాజీ అధ్యక్షులు మునుకుంట్ల నర్సింహ, పబ్బు శ్రీనివాస్, ఈద్దుల ఐలయ్య, బొంతల రఘుపతి, ఈద్దుల మస్తాన్‌బాబు, నెల్లికంటి హరి ప్రసాద్, ఈద్దుల సురేష్, రమేష్, శేఖర్, నాగేష్, గణేష్, గిరి వర్ధన్, ఈశ్వర్, అశోక్, బాబు, కేశవ్, వివ, విజయ్, రాజేష్, నరేష్, చింటు, పరమేష్, శ్రీకాంత్, సురేందర్, సందీప్, వినయ్, లింగస్వామి, బుచ్చయ్య, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాయలలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అన్నదానం



బీబీనగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సన్నిదానంలో వెంకిర్యాల గ్రామానికిఇ చెందిన హంసమ్మ జ్ఞాపకార్థం వారి భర్త జవాజి ఎల్లయ్య, కుమారుడు జవాజి మురళి, కుమార్తె కృతిక ఆద్విల్ శ్రీవన్‌లు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, చెరుకు అచ్చయ్య గౌడ్, ఈఓ నరేందర్‌రెడ్డి, ఇటికాల శంకరయ్య, కూనోజు లక్ష్మీ నారాయణ, బూర్గుపల్లి నర్సింహ, చింతల సురేందర్, ప్రసాద్, చెరుకు బాలరాజు, అర్చకులు శ్రీనాథ్‌చారి, చెరుకు కుమార్, ఆరె నర్సింహ, నక్కిర్త అశోక్, వట్టిపల్లి కుమార్, పాల భాస్కర్, ఉప్పల మల్లేశం, మాదగోని నర్సింహ, రాసాల మధు, గ్యార వెంకటేశం, కనుకయ్యవారి తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### గుండె పోటుతో లారీ క్లీనర్ మృతి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



వృత్తి రిత్యా గౌడ కులానికి చెందిన వారేఅయినా పొట్టకూటికోసం లారీ క్లీనర్‌గా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్న వ్యక్తి గుండెపోటుతో హఠాన్మ రణం చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి లింగయ్య తండ్రి రాములు (46) టిఎస్05 యుడి3469 నెంబర్‌గల లారీలో క్లీనర్‌గా పని చేస్తున్నారు.ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని లారీ అసోసియేషన్ కార్యాలయం ప్రక్కనగల శ్రీ సాయి ఫిల్లింగ్ స్టేషన్ నందు ఉంచిన లారీ క్యాబిన్‌లో లింగయ్య ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెంది కనిపించారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా వినాయక చవితి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8:



హాలియా మున్సిపాలిటీ, అనుముల మండలంలో వినాయక చవితి వేడు కలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండ పాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హాలియాలోని వివేకానంద సేవా సమతి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్, ఏబీవీపీ సభ్యులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బొమ్మపాల కోటేష్, మల్లీఖార్జున్‌గౌడ్, కాంసాని వెంకట్‌రెడ్డి, చక్రి, శ్రీనాథ్, చందు, నరేష్, ఆయా మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



కెతెలంగాణ సాయుధ పోరాటంలో, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రావి నారాయణరెడ్డి అందించిన ఉద్యమ స్ఫూర్తి మరువలేనిదని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణరెడ్డి 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, కొందూరు వెంకటేశం, రొండి నర్సింహ, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల భిక్షపతి, బోయ మంకులు తదితరులున్నారు.

# వరద తాకిడికి దిక్కుతోచని పరిస్థితిలో కోదాడ ప్రజలు

-పారిశుద్ధ్య లోపంతో మరింత విజృంభిస్తున్న విష జ్వరాలు

-పంట నష్టం అంచనా వేసి సకాలంలో పరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

-మాజీ ఎమ్మెల్యే బొల్లం డిమాండ్



**కోదాడ ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రజలంతా మా పిల్లలే, వారి అభివృద్ధికి మా జీవితాలను అంకితం చేస్తున్నాం.. అని ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోను చెబుతున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి వర్ష ఉధృతికి పంట నష్టం జరిగిన అన్నదాతలకు, ఇళ్లలో నీరు చేరి నిత్యవసర వస్తువులు నీటమునిగి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న బాధితులను ఆదుకోవాలి, గతంలో కరోనా కష్టకాలంలో వరంగల్ తదితర జిల్లాలలో వరదలు వచ్చిన పరిస్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించి ఆదుకుందని, అన్నదాతలకు నష్టపరిహారం చెల్లించిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు... ఆదివారం అశోక్ నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. కనీస సహాయ చర్యలు కూడా తీసుకోలేదని, తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. కోదాడ నియోజవకర్గంలో కూడా అదే దుస్థితి నెలకొన్నది అన్నారు. వరద తాకిడికి నియోజకవర్గంలో వేల ఎకరాలలో పంట నష్టం జరిగి అన్నదాతలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని, పదుల సంఖ్యలో ఇల్లు కూలిపోగా ఎక్కువ ఇళ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులతో పాటు విలువైన సామాను, డాక్యుమెంట్లు నీటిపాలైనప్పటికీ అధికార ప్రజా ప్రతినిధులు, అధికారులు కంటి తుడుపు చర్యలు కూడా చేపట్టలేదన్నారు.. సదరు ప్రజాప్రతినిధులు కంటి తుడుపుగా పరామర్శించడమే కానీ పిడికెడు బియ్యం కూడా సాయం చేయలేదని విమర్శించారు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం కోట్లు కుమ్మరించే ఉత్తమ్ దంపతులు కన్నబిడ్డలు లాంటి బాధితులకు కనీస సాయం చేయకపోవడం శోచనీయమన్నారు. మండలంలోని నెమలిపురి గురుకుల పాఠశాలలో నీరు చేరి విద్యార్థులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని బిక్కుబిక్కుమన్నారని చుట్టుపక్కల వారి సాయంతో తమ ఇళ్లకు చేరుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే మూడు నెలల నుంచి ప్రజలు విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు పారిశుద్ధ్య లోపంతో డెంగ్యూ లాంటి విష జ్వరాలు మరింత విజృంభించే అవకాశం ఉందన్నారు.. ప్రభుత్వ దవకానాలలో కనీస మందుల సరఫరా కూడా లేకపోవడంతో వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపరించిందన్నారు. వర్షాలకు బురద మయమైన కోదాడ పట్టణ వీధులలో కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేని దుస్థితిలో మున్సిపాలిటీ ఉందని ఎద్దేవా చేశారు.. పంట నష్టాన్ని నిక్కచ్చిగా అంచనా వేసి పరిహారాన్ని చెల్లించడంతోపాటు ఇల్లు కూలిన... పాక్షికంగా ఇండ్లు ధ్వంసం అయినా బాధితులకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ చిలుకూరు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, నాగరాజు, తాళ్లూరు శ్రీనివాస్, గట్ల కోటేశ్వరరావు, బిక్షం, కృష్ణ లలితా, భాగ్యమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ప్రమాదకరంగా రహదారి

నడిగూడెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త :



మండలంలోని రత్నవరం గ్రామం నుంచి వాయిలసింగారం గ్రామానికి వెళ్ళే రహదారిపై పెద్ద గుంట పడడంతో రాకపోకలు ఇబ్బందిగా మారి ప్రమాదకరంగా తయారైంది. వర్షాలకు పెద్ద గుంత ఏర్పడింది. నిత్యం ఈ రహదారి గుండా అనంతగిరి, నడిగూడెం, కోదాడ మండలాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గుంట పడడంతో తెలియని వారు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు గుంతలు పూడ్చే విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. గుంతలు పూడ్చకపోతే రోజురోజుకు మరింత పెద్దగా తయారయ్యే అవకాశం ఉంది. ద్విచక్రవాహన చోదకులు గుంతలో పడితే అంతే సంగతులు ఈ విషయాన్ని అధికారులు గుర్తించి వెంటనే మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## పెన్షన్‌ల పెంపు అమలు చేయాలి

నడిగూడెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు వృద్ధులు, బీడీ కార్మికులు, వితంతువుల పెన్షన్ రూ.4వేలకు పెంచుతూ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కోరుతున్నారు. అధికారంలోకి వచ్చి 9 మాసాలు అయినా నేటికి అమలు చేయలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే అమలు చేస్తామని తాత్సారం చేయడం సరైంది కాదని అన్నారు. ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్లాక్‌లాగ్ ఉద్యోగాలను గుర్తించి వెంటనే భర్తీ చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో దివ్యాంగుల కోటా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, వైద్యశాలల్లో దివ్యాంగులకు అనువుగా ఉండేలా ర్యాంపులు నిర్మించడంతో పాటు దివ్యాంగుల కుటుంబసభ్యులకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో ఉచిత వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని కోరుతున్నారు. దివ్యాంగుల సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ

కోదాడ ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని నాగు బండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎర్ర భారతమ్మ, ట్రస్ట్ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు పేర్కొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో గల వారి నివాసంలో ఉచితంగా 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరు పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎర్ర భారతమ్మ, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, బిక్కు మల్ల నాగభూషణరావు, వశిష్ట, కోమరగిరి రంగారావు, సుధాకర్, హరికిషన్ తదితర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## వైశ్య సంఘ అభ్యున్నతే ధ్యేయంగా కార్పొరేషన్

కోదాడ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అయినట్లు కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ఆదివారం పట్టణంలో అవోప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేద, ఆర్థికంగా వెనుకబడిన వైశ్యుల అభివృద్ధి కోసం వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు నిధిని ఏర్పాటు చేయమని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆమె తెలిపారు. చిరు వ్యాపారాల దగ్గర నుండి చిన్న తరహా పరిశ్రమల వరకు కార్పొరేషన్ నుండి వివిధ స్థాయిలలో సహాయం అందించనున్నట్లు ఆమె తెలిపారు. విదేశాలలో విద్యను అభ్యసించే వారి కోసం కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం కల్పించడం కోసం ప్రయత్నిస్తానన్నారు. ప్రతి వైశ్యుడు తమ తోటి వారికి సహాయం అందించడమే కాక సమాజానికి సహాయం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప పట్టణ అధన్యక్షుడు ఇమ్మడి రమేషన, వైశ్య సంఘ నాయకులు గరినె శ్రీధర్, వెంపటి వెంకటేశ్వరరావు, తెల్లాకుల వెంకటేశ్వర్లు, ఇరుకుల్ల చెన్నకేశవ రావు, రాజశేఖర్, పబ్బా గీత రాణి, గాదంశెట్టి శ్రీనివాసరావు, ఒరుగంటి కిట్టు, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన కెఎల్ఎన్

**కోదాడ ప్రభాతవార్త:** టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కౌండిన్య గౌడ్ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ హైదరాబాదులో ఆదివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపినట్లు కేఎల్ఎన్ తెలిపారు.

## మండలంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు

నడిగూడెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన వేడుకలు శనివారం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. నవరాత్రులు నిర్వ హించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, రామాపురం, రత్నవరం, వాయిలసింగారం, తెల్లబెల్లి తదితర గ్రామాలలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రజల సందర్భంగా పలువురు దంపతులు పీఠలపై కూర్చున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## డీజేలు పెడితే చట్టపరమైన చర్యలు

నడిగూడెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త :

మండలంలో వినాయక ఉత్సవాలలో భాగంగా డీజేలు పెడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. డీజే ఓనర్‌లు, ఆపరేటర్‌లతో సమావేశం నిర్వహించి ఆయన పలు సూచనలు ఇచ్చారు. మండపాల వద్ద ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రజా శాంతికి భంగం కలిగించేలా డీజేలను పెట్టి శబ్ధకాలుష్యాన్ని చేయవద్దని అన్నారు. ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడంతో పాటు డీజేలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.



# సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

## -శౌర్యా యాత్రకు స్వాగతం పలికిన కళాకారులు




**నల్లగొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** భూమి, భుక్తి, విముక్తి నినాదంతో ఆరంభమైన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 17వరకు జరుగుతున్న శౌర్యయాత్ర నల్లగొండ పట్టణానికి చేరుకున్న సందర్భంగా సుభాష్ విగ్రహం దగ్గర ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సామాజిక న్యాయ సాధన, అక్షరాస్యత, అందరికి అభివృద్ధి, సమసమాజ స్థాపన అనే దిశగా సాగిందని అన్నారు. తొలుత ఆంధ్ర మహాసభ అండతో సాంస్కృతిక సమరంగా మొదలై 1946 జూలై 4న కడివెండిలో దొడ్డి కొమరయ్య అమరత్వంతో సాయుధ పోరాట ఫిరంగులై పేలింది అన్నారు. ఈ మహోజ్వల పోరాటంలో దొరలు, జాగిర్దారుల దౌర్జన్య క్రీడలు, నిజాం సేనల నిరంకుశ దాడులు, రజాకార్ల దోపిడీ అకృత్యాలు, నెహ్రూ సైన్యాల అరాచకాల అన్నింటిని మట్టి కల్పించిన వీరులను స్మరించుకుంటూ నేటి పాలకుల నాటి చరిత్రను వక్రీకరిస్తూ హిందు,ముస్లీం మత తగాదగా చూపిస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొడుతూ సాగుతున్న శౌర్య యాత్ర అని అన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షు లు వేముల ఆనంద్ మాట్లాడుతూ 4000మంది అమరుల రక్తతర్పణం, 3000 గ్రామాల్లో ప్రజారాజ్యం, 10లక్షల ఎకరాల భూపంపిణీ, వెట్టిచాకిరి రద్దు ఇలా అనేక అంశాలకు పునాదిగా నిలిచింది. వీర తెలంగాణ సాయుధ పోరాటం అని అన్నారు. తెలంగాణ అమరులను స్మరించుకునేందుకు ఉద్యమ పల్లెల్ని, యోధుల సమాధులి ని సందర్శించేందుకు ఆటపాటల్లో వారి ఆశయాలను నెమరు వేసుకొని రేపటి దిశగా నడిపించేందుకు శౌర యాత్ర చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు, చింతల విజయ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సి రెడ్డి, పోలే సత్యనారాయణ, ప్రజానాట్యమండలి కాళాకారులు ఎంజె వినోద్‌కుమార్, వేలు ్పల వెంకన్న, శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## నల్లగొండ నగరానికి గౌరవం

### స్వచ్ఛ్ వాయు సర్వేక్షణ్ 2024లో రాణించిన ఘనత



**నల్లగొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిర్వహించిన స్వచ్ఛ్ వాయు సర్వేక్షణ్ 2024లో నల్లగొండ నగరం జనాభా కేటగిరీ -3(3లక్షలు)లో రెండవ స్థానం సాధించింది. స్వచ్ఛ్ వాయు సర్వేక్షణ్ 2024లో భాగంగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించిన మూల్యాంకన ప్రక్రియలో, 131 నగరాలు స్వీయ అంచనా నివేదికలు సమర్పించగా, నల్లగొండ నగరం అత్యుత్తమ పనితీరు కనబర్చింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 2024 సెప్టెంబర్ 7న జైపూర్ ఎగ్జిబిషన్, కన్వెన్షన్ సెంటర్ రాజస్థాన్‌లో జరిగిన స్వచ్ఛ్ వాయు దివస్ కార్యక్రమంలో నల్లగొండ మునిసిపాలిటీకి రూ.25లక్షల నగదు పురస్కారం ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొని నల్లగొండ నగరానికి లభించిన ఈ ఘనతను స్వీకరించారు. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ చేతుల మీదుగా ఈ నగదు పురస్కారం అందుకున్నారు.

## మట్టి గణపయ్యకు తొలిపూజా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



గణేష్ ఉత్సవంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రతిష్ఠించిన మట్టి గణపయ్యకు కంచర్ల భూపాల్ రెడ్డి తొలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనావృష్టి, అతివృష్టి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇక నుంచైనా ప్రజలకు విఘ్నాలు తొలగించి మంచి జరిగేలా చూడాలని ఆ గణేష్‌ని వేడుకున్నానని ఆయ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మట్టి గణపయ్యను ప్రతిష్టిస్తున్నారని, ఈ గణపయ్యకు తొలి పూజ చేసే భాగ్యం నాకు దక్కడం చాలా అదృష్టమని ఆయన అన్నారు. జాతి ఐక్యతలో భాగంగా ఆనాడు బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గణేష్ ఉత్సవాలు నేటికి కూడా అదే ఉత్సాహంతో కొనసాగడం సంతోషదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్నాటి విజయ్ కుమార్, కట్ట సూర్య సంపత్, వెంకటస్వామి, బండ మదుసూదన్ రెడ్డి, వెంకన్న, సిరిగిరి సురేష్ రెడ్డి, పోల జనార్ధన్, నరేష్, వెంకటేశ్వర్లు, మెందు శేఖర్ రెడ్డి, నరసింహ యాదవ్, వివేక్ రెడ్డి పాల్గొన్నారు.

## నల్లగొండ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**నల్లగొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



నల్లగొండ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎల్‌పిటీ మార్కెట్‌లో జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండీ సయ్యద్(మనం), ప్రధాన కార్యదర్శులుగా ముచ్చర్ల విజయ్ గౌడ్(ఆంధ్రజ్యోతి), ఉయ్యాల లింగయ్య గౌడ్(ఆంధ్రప్రభ), గౌరవ అధ్యక్షుడిగా మహ మ్మద్ గఫూర్(లోకంతీరు), ఉపాధ్యక్షులుగా జాజుల క్రిష్ణ(వార్త), చిక్కుల్ల యాదగిరి(ఆంధ్రప్రభ), గౌరవ సలహాదారులుగా కంది వేణుగోపాల్, సోమ చంద్రశేఖర్(మనసాక్షి), కార్యదర్శులుగా పామనగుండ్ల నవీన్ గౌడ్(నేటి వెలుగు), మంగదుండ్ల అనిల్ (క్యాపిటల్ ఇన ్ఫర్మేషన్), కోశాధికారిగా నిమ్మల కోటి(సూర్య), సహాయ కార్యదర్శులుగా నగార బాస్కర్(ఆంధ్రప్రభ), ఆకాస్ (నమస్తే తెలంగాణ) మీడియా సలహాదారులు చింతపల్లి నవీన్ ( ప్రజాప్రతినిధి) ప్రచార కార్యదర్శులుగా డిఎస్ యాదవ్(999 చానల్), పి.లక్ష్మణ్(మహావిజన్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా సత్యం, భాస్కర్ యాదవ్, గోతలి నాగరాజు, యాదగిరి, ఆర్ఎస్ చారి, ఎస్‌గిరి, ఎల్ సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



ఆపదలో హాస్పిటల్‌కు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో మటిల్డా పాఠశాల ఎదురుగా డా.రమావత్ ఉషారాణి, డా.వడ్త్యావత్ భరత్‌సింగ్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన జైరాం హాస్పిటల్‌ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో కొండమల్లేపల్లిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ప్రజలకు తక్కువ ఫీజులతో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం వారిని డాక్టర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, రమావత్ రాహుల్, పెద్దిశెట్టి సుధాకర్, ఊరే జనార్ధన్, దాచేపల్లి నరేందర్, విప్పలపల్లి జితేందర్, నీలం శ్రీనివాస్, మంగ్యానాయక్, నాయిని ప్రభాకర్ రెడ్డి, అందుగుల లింగయ్య, రమావత్ యాదగిరి, కొడిదాల వెంకటయ్య, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించాలి

**మునగాల ప్రభాతవార్త:**



నీ మునిగిన పొలాలకు నష్టపరిహారం అందించాలని సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గణపవరం వాగు వెంట మునిగిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్పపీడనం ప్రభావంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. దీంతో చెరువులు, కుంటలు నిండి వాగులు వంకలు ఉధృతం ప్రవహించి వరి పంటలను నీట ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలు మొత్తం నీటిలో మునగటంతో వరి కుదుళ్ల కూడా కుళ్ళి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మేటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేలు, నీట మునిగిన వరి పంటలకు రూ.20వేలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జరిగిన నష్టంను క్షేత్రస్థాయిలో అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, స్టాలిన్ రెడ్డి, సుంకర పిచ్చయ్య, జూలకంటి కొండారెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, ఎస్‌కె సైదా స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, గోళ్ళు కృష్ణారెడ్డి, సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ నగర్‌లో ఘనంగా వినాయక పూజలు



**చండూరు రూరల్,8సెప్టెంబర్,ప్రభాతవార్త:** చండూరు పట్టణంలో గల భగత్‌సింగ్ నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా రెండవరోజు ఆదివారం పూజా కార్యక్రమంలో అనంతుల మల్లేష్‌రాణి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పురోహితులు భవాండ్ల కొండయ్య,ఏకాలపు రామచంద్రం, వర్షిణి, రోహిత్, ప్రణతి, అనంతుల సునీత, సరస్వతి, గంట శివ శంకర్,నాని,తదితరులు పాల్గొన్నారు.

**అయ్యప్ప నగర్‌లో :**చండూరు మున్సిపాలిటీలోగల అయ్యప్ప నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా రెండవరోజు పూజా కార్యక్రమంలో బోయపల్లి రోషయ్య నరసమ్మ దంపతులు పూజా కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణి చేశారు.ఈ సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, వ్యాపారాలు బాగా జరగాలని వినాయకున్ని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న,సరికొండ వెంకన్న, పన్నాల లింగయ్య,భీమనపల్లి శేఖర్,భూతరాజు దశరథ,టీచర్ గరజాల ధనయ్య, నలపరాజు సతీష్,బుచ్చాల ప్రవీణ్,కారింగు ఆంజ నేయులు ,కొయ్యగూర అనిల్,బోడ ఆంజనేయులు,బొమ్మగాని నరేందర్, అమరేందర్,నల్లగిన్నెల సతీష్,బద్దెల శ్రీను,పులకరం నాగరాజు,పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చండూరు/గట్టుప్పల,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**



విధినిర్వహణలో ఉండగా ,ప్రాణాలు కోల్పోయిన లారీ డ్రైవర్ కొంక రమేష్ కుటుంబానికి ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ చేతులమీదుగా ఆదివారం 1,11000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన కొంక రమేష్ గత నెల 24న ములుగు జిల్లా కొండాపురం ఇసుక రీచ్‌కు లోడింగ్‌కు వెళ్లి విధి నిర్వహణలో ఉండగా అకాల మరణం చెందినట్లు,గత సంవత్సరంలో అతని భార్య కూడా చనిపోయిందని,వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారని తెలుసుకున్న ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం సభ్యులు స్పందించి పిల్లల భవిష్యత్తు కోసం తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందారెడ్డి 10వేలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద రాంరెడ్డి 5వేలు ఆర్థిక సహాయం చేయగా, సంఘం సభ్యులంతా కూర్చిన ఒక లక్ష 11వేల రూపాయలను ఆదివారం ఆటోనగర్ ఇసుక లారీ యజమానులు గ్రామ మాజి సర్పంచ్ చల్లమల్ల వెంకట్‌రెడ్డి , గ్రామ పెద్దల సమక్షంలో మృతుని పిల్లలకు అందజేశారు. ఈ డబ్బును పిల్లల భవిష్యత్తు అవసరాలకోసం వినియోగించాలని గ్రామ పెద్దలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆటోనగర్ లారీల యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శులు లగ్గోని అంజయ్యగౌడ్,కొండె శ్రీశైలం కురుమ,సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు దేవనబోయిన మహేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి బాత్క శేఖర్‌యాదవ్, కొసనం శేఖర్‌రెడ్డి,కొత్త లింగస్వామి యాదవ్, రావుల శేఖర్,పెట్టుగాళ్ల లింగస్వామి,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సుదీర్‌బాబు

**చండూరు,8సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ పద్య సారస్వత పీఠం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం చండూరుకు చెందిన మద్దోజు వెంకట సుధీర్‌బాబు అందు కున్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి ,ఈనాడు ప్రధాన సంపాద కులు డిఎన్ ప్రసాదర్, ఐఏఎస్ ఈ గురుకులం ఫౌండ్ ఆకెళ్ల రాఘవేంద్ర ,తదితర ప్రముఖుల చేతులమీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. సుదీర్‌బాబు ప్రస్తుతం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు.గత 22 సంవత్సరాలుగా ఆయన తెలుగుభాషోపాధ్యాయులుగా అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు.ఇప్పటికే కలం-కాలం ,మధుర స్మృతులు అనే గ్రంధాలను ప్రకటించారు.రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా సుదీర్‌బాబుకు ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, చండూరు సాహితీ మేఖల అధ్యక్ష కార్యదర్శులు అంబటపూడి సుబ్రహ్మణ్యశాస్త్రి, పున్న అంజయ్య,మంచుకొండ చిన్న భిక్షమయ్య, వనం భోగేశ్వర్, డా.సచ్చిదానంద, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, విశ్వబ్రాహ్మణ సంఘాలు, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.



# ఏళ్ళ మల్లేష్‌కు నివాళులు అర్పించిన నాయకులు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** అందరికీ తలలో నాలుకలా ఉంటూ అందరివాడిలా బ్రతికిన మంచి వ్యక్తి ఏళ్ళ మల్లేష అని పలువురు నాయ కులు, గ్రామస్థులు ఆయనను స్మరించుకున్నారు.ఆదివారం ఏళ్ళ మల్లేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన ఫాంహౌస్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మల్లేష్ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. ఆయన మృతికి సంవత్సరం ముందు కుమారుడు కళ్ళ ఎదుటే మరణించగా తీవ్ర మనస్థాపానికి గురై మంచాన పడి అదే బాధతో కన్నుమూశారు మల్లేష్.ఆరుష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నెబోయిన మహేశ్ ధనలక్ష్మి, సాగర్ల అశోక్ మౌనిక, ఏళ్ళ మహేశ్వరి, పుల్లెంల అచ్చాలు గౌడ్, యాళ్ళ వెంకన్న, వడ్డెగోని నర్సింహ్మా, బోయపల్లి శ్రీను, వడ్డేపల్లి నర్సింహ్మా, వేముల నర్సింహ్మా, పుల్లెంల రామకృష్ణ, పర్రెపాటి గోపాల్, పర్రెపాటా యాదగిరి, కన్నెబోయిన సైదులు, మంట్టిపల్లి శ్రీను, మేడబోయిన రాంబాబు తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



# ఘనంగా గణనాథుని నవరాత్రి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** ఆదిదంపతుల పుత్రుడు దేవతలకు ఆద్యుడు, విఘ్ననాశకుడు వినాయకుని నవరాత్రి ఉత్సవాలను మండల మంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో నెలకొల్పిన వినాయ మండపాలలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని హైస్కూల్ రోడ్డుపై శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో పట్టణ కేంద్రానికి చెందిన రాపర్తి మధు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో రమిటి సభ్యులు నడింపల్లి మహేశ్, నరేష్, నాగరాజు, వినయ్, కార్తీక్ , బాలు, వెంకటేశ్, శ్రీను, సాయి, ముకేశ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.ఎంతో వైభవంగా నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటి సభ్యులు కోరారు.






# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

**మర్రిగూడ,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో లబ్దిదారులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. గ్రామానికి చెందిన బేత దీపికకు 23 వేలు,కొండ సాయిలుకు 30 వేలు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రావు, యాదయ్య, నరసింహ, శ్రీను, మల్లయ్య, దామోదర్‌రావు, లచ్చయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ అధ్యక్షులుగా ఓగోటి శంకర్

**చండూరు,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**



పిఆర్‌టియు టిఎస్ గట్టుప్పల మండల శాఖ అధ్యక్షులుగా మండల పరిధిలోని కాశవారిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓగోటి శంకర్ రెండవసారి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గట్టుప్పల్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయనను ఎన్ను కున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్,మాజి జిల్లా అధ్యక్షులు సుంకరి భిక్షంగౌడ్ హాజరయ్యారు.సమావేశంలో 2024-25 సంవత్సరానికి నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. గట్టుప్పల మండల ప్రధాన కార్యదర్శిగా ఆవుల మధు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో గట్టుప్పల మండల శాఖకు అధ్యక్షునిగా ఎన్నకున్న మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకరించిన జిల్లా అధ్యక్షులు సుంకరి భిక్షం గౌడ్‌కు,విచ్చేసిన వివిదమండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# "పద్మశ్రీ" కి ఘనంగా పౌరసన్మానం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** సాహిత్య రంగంలో అందించిన సేవలు మరియు స్వయంగా ఎంతో వ్యయంతో ప్రజలకోసం ఏర్పాటు చేసిన కూరెళ్ళ గ్రంధాలయం నిర్వహణకు గాను మన జిల్లా వాసి డా॥కూరెళ్ళ విఠలాచార్యకు భారతప్రభుత్వం ఇటీవలి "పద్మశ్రీ" అవార్డును అందించిన సందర్భంగా ఆయనకు పలు సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థల ఆధ్వర్యంలో నల్లగొడంలో పౌరసన్మానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా జన భారతి సాహిత్య సాంస్కతిక సంస్థ నార్కట్‌పల్లి అధ్యక్షుడు చొల్లేటి బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి రాధారపు భిక్షపతి, సభ్యులు చొక్కోళ్ళ పుష్పగిరి, అద్దంకి కృష్ణమాచారి, బండారు శంకర్, నర్ర ప్రవీణ్ రెడ్డి తదితరులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.నేటి తరం సాహితీ వేత్తలకు సామాజిక సేవకులకు ఆయన బాటలు చూపించి వారికి కర్తవ్య బోధ చేయాలని కోరారు.



# విఘ్నాలు తొలగించి.....అభయమివ్వు గణేశా...!

– వాడవాడలా కొలువుదీరిన గణనాథులు
– మండపాల వద్ద నెలకొన్న సందడి
– భక్తి ప్రపత్తులతో తొలిపూజలందుకున్న లంబోదరులు
– వెల్లివిరిసిన భక్తిపారవశ్యం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** వాడవాడలా గణనాథుల సందడి నెలకొంది. చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం వినాయక చవితి పర్వదిన వేడుకలను భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించు కున్నారు. ప్రత్యేక మండపాల్లో వినాయక విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. గజవాహనుడైన గణపతి, పార్వతీ పరమేశ్వరుడు, లక్ష్మిసహిత బహుముఖ గణపతి, శక్తిస్వరూపుడిగా త్రిశూలం ఖడ్గదారిగా, శేషపడగలతో, సింహాదీశుడిగా, హరిత ఏకదంతుడిగా, సరస్వతి, లక్ష్మీదేవి సమేతుడిగా అనేక రూపాల్లో వినాయక విగ్రహాలు మండపాల్లో దర్శనమిచ్చారు. చిన్నారులు, భక్తులు నృత్యాలు చేస్తూ, గణేశుడికి జై కొడుతూ వాహనాల్లో విగ్రహాలను మండపాలకు తరలించారు. మేళతాళాలు, వేద మంత్రోచ్చారణలు, భజనలు, కీర్తనల నడుమ గణనాథులు మండపాల్లో కొలువుతీరారు. ఈ ఏడాది వాడవాడలా అధిక సంఖ్యలో భారీ విగ్రహాలను ప్రతిష్టించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, కాలుష్య నియంత్రణకు ఈసారి స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు యాజమాన్యాలు మట్టి విగ్రహాలను పంపిణీ చేశాయి. అనేక మండపాల్లో మట్టి విగ్రహాలు దర్శనమిచ్చాయి.



పేరేపల్లిలో మాజీ ఎంపిపి దంపతుల ప్రత్యేక పూజలు

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పేరేపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ మరియు స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ప్రతిమ వద్ద మాజీ ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, విగ్రహదాత, మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ దంపతులు తొలిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో ఉత్సవాలను నిర్వహించు కోవాలన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన వారిని ఆదుకోవాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*




గత పదిరోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు ఎంతో కష్టపడి వేసిన పంటలు పూర్తిగా నష్టపోయినందున ప్రభుత్వం , అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని సిపిఐ (ఎం) నాయకులు మాజీ వైస్ ఎంపిటిసి కల్లూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షానికి నష్టపోయిన పంటను అంచనా వేసి రైతులకు పత్తి పంటకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని, ఇంత నష్టం జరుగుతున్న ఇప్పటివరకు రైతు భరోసా ప్రకటించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసా కూలీలకు రూ.15 ఇస్తామని హామీ ఇచ్చినా ఇంతగా వ్యవసాయ కూలీలు నష్టపోతున్నా హామీని అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.అంతేకాకుండా వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయమై వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తు చేయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, దండు శంకర్, బొల్లెద్దు సైదులు, అంతటి సత్యనారాయణ, మాదగోని సైదులు, దండు శ్రీను, పోకల వెంకయ్య, శంకరయ్య, బొడ్డుపల్లి భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి ఘనమైన వీడ్కోలు

యానాల లింగారెడ్డి అంతిమయాత్రలో నకిరేకల ఎమ్మెల్యే వీరేశం

*నకిరేకల్ 08 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు నకిరేకల్ పట్టణానికి చెందిన యానాల లింగారెడ్డి ప్రమాదవశాత్తు మరణించగా వారి అంతిమయాత్ర కన్నీటి వీడ్కోలు నడుమ నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో వారి వ్యవసాయ క్షేత్రం వరకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాడెను మోసి భావోద్వేగా నికి గురయ్యారు. ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై మరణించడం బాధాకరం. తెలంగాణ ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చిన్న వయసులోనే ఆయన లోకాన్ని వదిలి వేయడం బాధ అనిపిస్తుందని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని 15 సంవత్సరాలు నాతో గడిచిన ప్రయాణం ఎన్నటికి మరువలేనిది వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు నందు పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చెరుకు సుధాకర్, దైద రవిందర్, నకిరేకల్ నియోజక



వర్గ టిడిపి అధ్యక్షులు ఏతాకుల అంజయ్య, నకిరేకల్ మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బాచుపల్లి శ్రీదేవి, గంగాధర్‌రావు, శంబయ, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ ఉమారాణి కృష్ణమూర్తి, పన్నాల రాఘవరెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోటయ్య మరణం పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*


పట్టణ కేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం కోటయ్య ఆదివారం అకాల మరణం చెందారు ఆయన మృతి పట్ల మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.నార్కట్‌పల్లి మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో పుల్లెంల అచ్చాలు, వేముల నరసింహ, సత్తయ్య, బోయపల్లి శ్రీను, జాల సైదులు, లింగాల రమేశ్, తెలుసూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.






## ఉత్సవాలను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలి

*రామన్నపేట, సెప్టెంబరు8 ప్రభాతవార్త*



వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కూనూరు సాయికుమార్‌గౌడ్ కోరారు. గ్రామంలోని పలు యువజన సంఘాలైన మహాత్మగాంధీ యూత్‌కి డెకరేషన్‌కు ఆయన ఆర్థిక సహాయం అందివ్వగా, రాఘవేంద్ర యువజన సంఘానికి డిజే సౌండ్‌సిస్టంను, మరలీకృష్ణ యూత్‌కి డెకరేషన్‌ను, ఏ.టి.ఎం యూత్‌కి డిజె సౌండ్‌సిస్టంను, శ్రీసిద్ది వినాయక యూత్‌కి డెకరేషన్, హనుమాన్ యూత్‌కి డి.జె సౌండ్‌సిస్టంను, బజరంగ్ యూత్‌కి డిజెసౌండ్‌సిస్టంకోసం ఆర్థిక సహాయంఅందివ్వగా ఆదివారం పలు వినాయక మండపాల వద్ద సాయికుమార్ ప్రత్యేక పూజలను చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని కృపా కటాక్షములు ఎల్లవేళలా గ్రామ ప్రజలపై, పాడిపంటలపై ఉండాలని కోరుకున్నాట్లు తెలిపారు.

## రాజమ్మకు నివాళులు అర్పించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*



చిన్నతుమ్మలగూడెం మాజీ ఎంపిటిసి ఉంద్ర లింగారెడ్డి మాతృమూర్తి ఉంద్ర రాజమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , ఎంపిటిసిల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డితో లకిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు యానాల రాంరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జై..జై గణేశా...జై కొడతా గణేశా...!

ఘనంగా వినాయకుని పూజలు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సన్‌షైన్ కాలనీలో ఆదివారం నాడు నిర్వహించిన గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. సన్‌షైన్ ఎవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని సన్నిధిని ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో వైభవంగా అలంకరించారు.భక్తులనుండి గణనాథులు ప్రత్యేక పూజలు అందుకున్నాడు.జై జై గణేష అంటూ గణపతి నామస్మరణతో భక్తులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు.ఉత్సవ కమిటి సభ్యులు జి.శివకుమార్ , కంబాలపల్లి అంజయ్య, కొప్పు రాము, కురిమిల రఘురామ్ శ్రీనివాసరావు, కొప్పు స్వరూప, శ్రీలత, లావణ్య, విజయదుర్గ, సరస్వతి, సునిత తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో కారు దగ్ధం

- వర్షం వస్తున్న సమయంలో కారులో మంటలు రావడం గమనార్హం
- మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది



చిట్యాల రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త: జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో కారు అగ్ని ప్రమాదానికి గురైన ఘటన చిట్యాల మండలం వట్టిమర్తి శివారులోని జియో-హెచ్‌పి పెట్రోల్ బంకు సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మైనంపాటి శంకర్‌రెడ్డి తన కుమారుడు విజయ భాస్కర్ రెడ్డితో కలిసి కారులో నార్కట్‌పల్లి నుండి హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో వారు ప్రయాణిస్తున్న కారు మండలంలోని వట్టిమర్తి శివారులోని జియో-హెచ్‌పి పెట్రోల్ బంకు సమీపంలోకి కారు ఇంజన్ నుండి ఒక్కసారిగా పొగలు అలుముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన శంకర్‌రెడ్డి భయాందోళనకు గురై కారును జాతీయ రహదారిపై నిలిపి కుమారుడితో కలిసి కారులో నుంచి దిగిపోయారు. పొగలు ఎక్కువై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో ఆయన రామన్నపేట అగ్నిమాపక శకటానికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఉన్న శంకర్‌రెడ్డి తన కుమారుడు దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. ఇదిలా ఉండగా వారు కారులో ప్రయాణిస్తున్న సమయంలో వర్షం పడుతున్నా కారు నుండి మంటలు ఎగసిపడటం గమనార్హం. కారులో నుండి మంటలు వ్యాపించడాన్ని జాతీయ రహదారిపై వెళుతున్న వాహనదారులు తమ వాహనాను పక్కకు ఆపుకొని ఏం జరుగుతుందోనని ఆందోళన చెందారు. ముసురు వస్తున్నా కూడా కారులో మంటలు రావడాన్ని చూసి ఆశ్చర్యానికి గురైయ్యారు. బాధితుడు శంకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## దళితుల గోస ఆగమ్యగోచరం



**మునగాల ప్రభాతవార్త:** దళితుల గోస అగమ్య గోచారం అయినా సంఘటన మండల పరిధిలోని మాదారంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం దళిత బిడ్డలని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారన్నారు. గ్రామంలో కల్వర్టు ఏర్పాటు లేక కాలనీలో నీరు ప్రవహిస్తున్నాయి. కల్వర్టు కట్టించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యంతో ఖమ్మం, విజయవాడ జరిగిన విధంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మాధవారం అన్ని గ్రామాలలో మండలాలలో ఈ విధంగానే ఉన్నది కావున తక్షణ పరిష్కారం మాధవరం గ్రామంలో అధికారులు చేపట్టాలని సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

# వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను జాగ్రత్తగా రూపొందించాలి

పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్




నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

గత నెల చివరి వారంలో ఈ నెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను పూర్తి జాగ్రత్తగా రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మరియు సహాయ శాశ్వత పునర్నిర్మాణ పనుల జిల్లా నోడల్ అధికారి, ఐఏఎస్ అధికారి అనితా రామచంద్రన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన వివిధ రకాల నష్టం అంచనాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత నెల 30, 31 తో పాటు ఈ నెల ఒకటి రెండు మూడో తేదిలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలు రావడం జరిగిందని దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం వంటివి జరిగాయని వీటన్నిటిపై రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు తయారు చేసేందుకు అన్ని జిల్లాలను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. భారీ వర్షాల ప్రభావిత జిల్లాలలో నల్గొండ సైతం ఉందని ఇందులో భాగంగా భారీ వర్షాల వల్ల నల్గొండ జిల్లాలో ఎక్కడైనా మనుషులు, పశువులు చనిపోవడం అలాగే పక్కా ఇండ్లు, కచ్చా ఇండ్లు పూర్తిగా కూలిపోవడం పాక్షికంగా దెబ్బతినడం గుడిసెలు వర్షానికి కొట్టుకపోవడం జరిగినట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంచనాలను తయారు చేసి వెంటనే సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఫోటోలు, ఆధారాలు, ఇతర ధృవపత్రాలతో సహా నష్టం అంచనా వివరాలు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, మత్స్య సంపద, ఇరిగేషన్ చెరువులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులు, తాగునీటి వనరులు, విద్యుత్‌తో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాలు, ఇతర ప్రభుత్వ భవనాల వంటివి దెబ్బతిన్నట్లయితే లేదా పడిపోయినట్లయితే పూర్తి వివరాలతో సహా ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో సమర్పించాలని అలాగే జరిగిన నష్టం వివరాలను సైతం సమర్పించాలని చెప్పారు. అన్నిటికి ఆధారాలు రూపొందించి వెంటనే సమర్పించాలని ఆమె ఆదేశించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ఆయా సెక్టార్ల వారిగా జరిగిన నష్టాన్ని అంకెలు, ఫోటోలతో సహా పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆమె యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన నష్టాన్ని ఆ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రంగనాథ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌సన్‌లతో సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్, నల్గొండ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీవో రవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యంతో పాటు వ్యవసాయ, మత్స్య, విద్యుత్, విద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం నోడల్ అధికారి, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు కేతేపల్లి మండలం, కేతేపల్లి నుండి కాసనగోడు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్లు వర్షానికి దెబ్బతినగా ఆ రోడ్డును పరిశీలించారు.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

- నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్లగొండలో పలు విగ్రహాలను సందర్శించి పూజలు నిర్వహించిన మంత్రి

నల్లగొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

ప్రజలంతా గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని సావర్కర్ నగర్, పద్మావతి కాలనీ, హనుమాన్ నగర్, బోయవాడ, విద్యానగర్ కాలనీ, అలకాపురి కాలనీ, ఎన్జీ కాలేజీ హౌసింగ్ బోర్డు, రవీంద్ర నగర్‌లో గల వినాయక విగ్రహాలను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి మంత్రి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణనాధుని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిమజ్జనం పూర్తి అయ్యే వరకు పోలీస్, రెవిన్యూ మున్సిపాలిటీ, ట్రాన్స్ కో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీవో రవి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మిశ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డ, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, మారగోని నవీన్‌గౌడ్, ఇబ్రహీం, జానయ్య, జూలకంటి శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, గణేష్, శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి నాయకులు కర్నాటి విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, నంద్యాల వీర బ్రహ్మానందారెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, నాంపల్లి నరసింహ, దుబ్బ అశోక్‌సుందర్, మామిడాల రమేష్,వెంకన్న, గాలి, నాగరాజు,మామిడి కార్తీక్, పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్

కె. శివరాం రెడ్డి, డిఎస్‌పి, నల్లగొండ

**వీరి వద్ద నుండి 14 తులాల బంగారు ఆభరణాలు (140 గ్రాములు), 15 తులాల వెండి పట్టీలు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం ఇట్టి విలువ రూ. 10,50,000 కలదు**

**కేతేపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** జిల్లాలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా యస్‌పి ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ డిఎస్‌పి నల్లగొండ పర్యవేక్షణలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో 2 గంటలకు కేతేపల్లి గ్రామంలో గల చర్చి ఏరియాలో ఎస్ఐ కేతేపల్లి తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించుచుండగా ఎన్‌హెచ్ నెం. 65 హైవే పక్కన గల సర్వీస్ రోడ్డులో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ఒక చిన్న బ్యాగ్‌తో సంచరిస్తుండగా వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అట్టి వ్యక్తులు ఫింగర్ ప్రింట్ స్కానర్ ద్వారా ఫింగర్ ప్రింట్స్ చెక్ చేయగా గతంలో వారు జైలుకి వెళ్ళిన వివరాలు రాగా అట్టి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించి వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో కొన్ని బంగారు మరియు వెండి ఆభరణాలను గమనించి వారిని స్వాధీనపర్చుకొని వారిని విచారించగా సదరు నేరస్తుల వివారలు ఇలా ఉన్నాయి ఎ1 ఇట్ట గోపినాథ్ అలియాస్ గోపి, లక్కి తండ్రి రామారావు, వయస్సు 23 సంవత్సరాలు, కులం ఎరుకల, వృత్తి, ఆఫీస్ బాయ్, బ్రిడ్జి కన్సల్‌టెన్స్ వర్క్స్, క్రిష్ణ నగర్, హైదరాబాద్, నివాసం, కొండపల్లిగ్రామం, ఇబ్రహీంపట్నం, ఎన్టీఆర్ జిల్లా , ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం క్రిష్ణ నగర్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, ఏ2 సిమ్మసత్తి గోపి కృష్ణ అలియాస్ గోపి, తండ్రి శ్రీనివాస్, వయస్సు 19 సంవత్సరాలు, వృత్తి పెయింటింగ్, కులం ఎరుకల, నివాసం మంగోలు గ్రామం, వత్సాయి మండలం, క్రిష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, వివిధ పోలీస్ స్టేషన్‌లో మొత్తం 17 దొంగతనాల కేసులలో ముద్దాయిగా ఉంది కొన్ని కేసులలో శిక్ష కూడా అనుభవించినాడు. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత ఇతను ఏలూరు జిల్లాలో మూడు దొంగతనాలు, విజయవాడలో ఒక దొంగతనం, ఖమ్మం జిల్లా ముదిగొండలో ఒక దొంగతనం, చేసి తనకు దూరపు బంధువు అయిన ఏ2 గోపికృష్ణతో కలిసి మరలా దొంగతనాలు చేయుటకు పథకం వేసుకొని వీరు ఇద్దరుకే కేతేపల్లి గ్రామం, నల్లగొండ జిల్లా మరియు మాధవరం, గ్రామం మునగాల మండలం, సూర్యాపేట జిల్లాలో దొంగతనం చేయగా దొరికిన బంగారాన్ని మరియు వెండి వస్తువులను విజయవాడకు తీసుకెళ్ళి అక్కడ వాటిని అమ్మడానికి వెళ్ళుచూ, మార్గమధ్యలో మరలా ఒక దొంగతనం చేసి వెళ్దాం అని అనుకుని నేషనల్ హైవే 65 మీద వెళుతుండగా వారు మళ్ళీ కేతేపల్లి వద్ద బస్సు దిగి హైవేకి పక్కన ఉన్నతాళం వేసిన ఇళ్ళ కోసం వెతుకుతుండగా అదే సమయంలో కేతేపల్లి పోలీస్ మునగాల పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన దొంగతనాలలో నేరం ఒప్పుకోలు చేయగా, వారి మూడు కేసులలో దొంగలించిన బంగారం ఆభరణాలు మరియు వెండి వస్తువులు 1 తులం చంద్రహారం (03) తులాలు, 2 బంగారు పుస్తెల తాడు (02) తులలు, 3చెవి దిద్దులు 1/2 తులం, 4 రెండు బంగారు ఉంగరాలు 1 1/2 తులలు, 5 బంగారు గాజులు (02) తులలు, 6 బంగారు చైను 02) తులు, 7 జత బంగారు మాటీలు 1/2 తులం, 8 బంగారం చైన్ 2 1/2 తులల మరియు వెండి పట్టీలు 15 తులాలు స్వాధీనం పరుచుకున్నారు.



# నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## -25 వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సంతోష్‌నగర్ గణేష్ ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వార్డుల్లోవినాయక మండపాల వద్ద కమిటి సభ్యులతో కలిసి జానకీరామ్‌రెడ్డి మాట్లాడుతూ పండుగలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగానిలుస్తాయన్నారు. అనంతరం వార్డు ప్రజలకు ప్రత్యేకంగా గణేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, బోనాల సైదిరెడ్డి, శేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, కొండల్, రాహుల్, మధు, వినయ్, అనిల్,వెంకట్, సురేందర్, పవన్, శ్రీరాములు, శ్రవణ్; అంజయ్య, సుదర్శన్, రవీందర్‌రెడ్డి, కోల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదే విధంగామిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ మండలం





గోగువారిగూడెం గ్రామంలో విగ్రహాదాత న్యాయవాది సందా రవీంద్రనాథ్‌ఠాగూర్-రేణుక సహకారంతో అందజేసిన గణేష్ విగ్రహాన్ని శ్రీకృష్ణయాత్ అధ్వర్యంలోఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అదే విధంగా మిర్యాలగూడ మండలం అవంతీపురం కొండపై కొలువుదీరిన శ్రీశ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామిఅలయంలో వరసిద్ధి వినాయక గుడివద్ద చత్రపతి శివాజీ యూత్ ఉత్సవ కమిటి అధ్వర్యంలో 17వ వార్షికోత్సవ వినాయకనవరాత్రిమహోత్సవాలు నిర్వహించారు. పూజారి రాధాకృష్ణ మట్టితో చేసిన గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లిలక్ష్మణ్, పొడిశెట్టి వీరయ్య, సాగర్, రుక్మరాజు, సైదులు, చిరుమామిళ్ల కృష్ణ దంపతులు పాల్గొన్నారు.

# జిట్టా విగ్రహాన్ని అమరవీరుల స్తూపం పక్కన ఏర్పాటు చేయాలి

## -జిట్టా కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడైన జిట్ట విగ్రహాన్ని భోనగిరిలోని అమరవీరుల స్థూపం పక్కన ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, డాక్టర్ రేకల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్, నాయకులు సురుపంగ సుభాష్, జనగాం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా కొలువతీరిన గణనాథుడు

రాజాపేట ప్రభాతవార్త:



వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో అనేకచోట్ల వినాయకుని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేయగా గణనాథుడు కొలువుదేరాడు. కుల సంఘాల వారు, ప్రముఖ కూడళ్ళు, దేవాలయాలు, వార్డులలో ఇలా పలుచోట్ల వినాయకుని ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. నవరాత్రులు ప్రత్యేక పూజలు విశేష కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సంసిద్ధమయ్యారు. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఎంతో ప్రత్యేకత గల గణనాథుని ఏర్పాటు చేశారు. నంగునూరు సత్యనారాయణ జగదాంబ దంపతులు వారి కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆలయంలోని భజన చేస్తూ తీసుకువచ్చారు. ఆర్యవైశ్యులు గ్రామంలోని పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ పూజలు చేయగా మహిళలు మంగళహారతులతో శ్రీ స్వామివారిని కొనియాడారు. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

# గణనాథునికి లక్ష బోట్ల జంధ్యం సమర్పణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాథునికి ఆదివారం లక్ష బోట్ల జంధ్యాన్ని సమర్పించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు చేయగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రాజాపేట మండల ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజేశ్వర్ రితిక దంపతులు శ్రీ స్వామివారికి లక్ష బోట్ల జంధ్యాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సత్యనారాయణ, జగదాంబ, ఉప్పల రమేష్, బుడమ సత్యనారాయణ, స్వప్న, అన్నపూర్ణ, సంతోషిని, చింరజీవిలు, నంగునూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఆదివారం శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలు వాటర్ ట్యాంకు ద్వారా నల్ల నీళ్లు అందించి, సీసీ రోడ్లు, డ్రైనేజీ ఇళ్లల్లో మీటర్ లేని వారికి కరెంటు మీటర్, ఇంటి నెంబర్లు వేయాలని, కాలనీ పార్కు ఏర్పాటు చేయాలని శాఖ సమావేశంలో తీర్మానం చేశారు. అదేవిధంగా కాలనీ చుట్టుపక్కల కొంతమంది ఆక్రమణదారులు చొరబడి ఇండ్లు నిర్మించుకుంటున్నారని పలుమార్లు ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విచారణ జరిపి కాలనీలో ఖాళీ స్థలం ఉన్నచోట గతంలో పట్టాలు ఇచ్చినవారికి స్థలాలు కేటాయించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యుడు గంధమల మాతయ్య, పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, వోల్దాస్ అంజయ్య, నూతన శాఖ కార్యదర్శి అప్పల రాములు, సహాయ కార్యదర్శి పల్లెపాటి జయమ్మ, నరసింహ సంజీవ, మచ్చ బలమణి, ఐలవోను గంగ, పద్మ, సత్యమ్మ, శాఖ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ప్రభుత్వ విఫ్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మహేష్ కుమార్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్‌ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే పదవులు దక్కుతాయని చెప్పడానికి మహేష్ కుమార్ నియామకమే చక్కటి ఉదాహరణ అని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మున్సిపల్, చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ భవనంలో నవరాత్రి ఉత్సవాల గణనాథుని ఏర్పాటు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో నవరాత్రిగ ఉత్సవాల వినాయకుని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. బిజ్జాల రమేష్ దంపతులు పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ ఈ కార్యక్రమంలో పాలొన్గని పూజలు చేశారు. మహిళల మంగళహారతులతో హాజరయ్యారు.

# -రామాలయంలో సబ్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

### పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని కోదండరామాలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు స్నేహపూర్వకంగా వాతావరణంలోపండుగలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, తహశీల్దార్ హరిబాబు, సిఐలుకోట కరుణాకర్,



నాగార్జున, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గంధం రామకృష్ణ, బిజెపి పార్టీ నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగామిర్యాలగూడ పట్టణంలోని శ్రీసిద్ది వినాయక చవితి ఉత్సవాల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. పట్టణంలోని గణేష్‌మార్కెట్, ఇందిరమ్మకాలనీ, ఎన్ఎస్‌పి క్యాంపు, బంగారుగడ్డహౌసింగ్‌బోర్డు తదితర కాలనీల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు చేశారు.




## సాగర్ ఎడమకాలువకు వెంటనే విడుదల చేయాలి

### - జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

నేరేడుచర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న కాలువ కట్టలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు తక్షణమే నీరు విడుదల చేయాలని జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. మరమ్మతులలో జాప్యం జరిగినట్లయితే కనీసం బరాకత్‌గూడెం కాలువ గేట్లవరకు అయినా నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. నీరు లేకపోవడంతో ఇంకా రైతులు నాట్లు వేయకుండా చాలా మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నార్లు పోసి ఎక్కువ రోజులు కావడం వలన వెంటనే నాట్లు వేయకపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకొని నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వర్షాల వల్ల మళ్లీ గండ్లు పడే ప్రమాదం ఉందని కాబట్టి అధికారులు పర్యవేక్షించి ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వెంటనే మరమ్మతులు చేసి ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని అన్నారు. వర్షాలకు మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణహితం కోసం ఫౌండేషన్ కృషి

### -కస్తూరి ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ కోటయ్యయాదవ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణ ప్రజలు మట్టి విగ్రహాలు ప్రతిష్టించుకొని సుఖ సంతోషాలతో, భక్తి శ్రద్దలతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలనికస్తూరి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ అధ్వర్యంలో ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలు, జ్యూట్‌బ్యాగులు, ప్రతపుస్తకం ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో మట్టి విగ్రహాలను పూజించి తద్వారా వాటిని నిమజ్జనం చేయడంతో అ మట్టి నీళ్లలో కలిరిగిపోవడం వలన పర్యావరణపరిరక్షణకు దోహదవ డుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణహితం కోసం ఫౌండేషన్ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు , ఫౌండేషన్‌సభ్యులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, గంగుల బిక్షంయాదవ్,




కట్టెబోయిన శ్రీనివాస్, అంబటి శ్రీను, గంగుల హరియాదవ్, వడ్డేపల్లి వెంకటేష్, రాపోలు పరమేష్,శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరనారాయణ, నాయిని శ్రీనివాస్, కృష్ణారెడ్డి, గాంధీ, గుడిపాటి కృష్ణ, కురువనాయక్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులను సన్మానం




నేరేడుచర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగులను పెన్షనర్ల భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్ల ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు జిలకర రామస్వామిలు మాట్లాడుతూ వివిధ శాఖలలో పని చేసి పదవీ విరమణ పొందిన వారిని క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయం అని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన వారందరు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్య క్రమం లో లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి ఎస్‌కె.యూసుఫ్, మాజీ ఆర్‌సి సుందరి నాగయ్య, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, క్లబ్ సభ్యులు చిత్తం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, మాతంగి సైదులు, చిలకరాజు శ్రీను, గంట రంగారెడ్డి, ఉప్పాల లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, కొప్పుల రంగారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిహెచ్.పూర్ణచం ద్రారెడ్డి, కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ, కోశాధికారి బండి బుద్దారెడ్డి, కొప్పుల రంగారెడ్డి, నిమ్మల పాండురంగయ్య, శ్రీరాములు, ఇంజమూరు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పాలన అవినీతిమయం ప్రజల అవస్థలు

### -సిపిఎం మండలకార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి

వేములపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ప్రత్యేక పాలన అవినీతిమయం కావడంతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక పాలనలో అభివృద్ధి పనులు నత్తనడకను తలపిస్తున్నాయన్నారు. సర్పంచుల పాలనలో గ్రామలలో సమస్యలపై గ్రామ సభలు నిర్వహించి వాటిని పరిష్కరించేవారని,.ప్రస్తుతం ప్రత్యేక అధికారులు ఉండడంతో గ్రామ సభలు నిర్వహించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాల్లో ఏవైన సమస్యలు వచ్చినప్పుడు అధికారులను సంప్రదిస్తే నిధులు లేవని సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. విడుదలైన నిధులను మాత్రం స్వాహా చేస్తు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేక అధికారులు సమస్యలు పట్టించుకోవడం లేదని మండల అధికారికి విన్నవించుకుంటే వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాల్లో పాలన సక్రమంగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, చారి, లక్ష్మయ్య పాల్గొన్నారు.



## రాజీవ్ భవన్ అర్చికి శంకుస్థాపన

### ఎమ్మెల్యే బిఎల్ఆర్


మిర్యాలగూడ,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ భవన్ ప్రధానమార్గంలో అర్చి నిర్మాణ పనులకు ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ భవన్ నుంచి చేపట్టేపార్టీ కార్యకలాపాలను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్‌నాయక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, గంధం రామకృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు బసవయ్యగౌడ్, మాలికాంతారెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వయిడిమర్రి నర్సింహ్మారావు, దైద సంజీవరెడ్డి, మెరుగు శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెవివి జిల్లా అధ్యక్షునిగా సుదర్శన్‌రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



జనవిజ్ఞానవేదిక నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షునిగా గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఎన్నికయ్యారు. మిర్యాలగూడ పట్టణం ఎన్ ఎస్‌పి క్యాంపులోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుదర్శన్‌రెడ్డి పిఆర్‌టియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తన ఎన్నికకు సహరించిన రాష్ట్ర నాయకులు వరప్రసాద్, వెంకటరమణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అమరయ్య, కోల శ్రీనివాస్, రమణారెడ్డి, జిల్లా, మండల కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పంట పొలాలు అస్తవ్యస్తం

**మోతె,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు రైతుల కంట కన్నీరు మిగిల్చాయి.వాగుల పొంగి,చెరువు కట్టలు తెగడంతో చాలామంది రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయి.నీరు నిలిచిపోవడంవల్ల పంట పొలాలు కుళ్లిపోయాయి.వర్షాలకు నీట మునిగిన పంటలు దెబ్బతిన్న రైతులు కొంత మేరకు తేరకున్నా వాగులు ,చెరువుల కింద ఇసుక మేటలు వేసిన పొలాల్లో మరల పంటలువేయని పరిస్థితిలలో రైతులు ఉన్నారు. భీరీ మేటలు తీసివేస్తే తప్ప భూములు పంటలకు పరికివచ్చే పరిస్థితి లేదని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.

### వరద తాకిడికి నీట మునిగిన పొలాలు:

పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఏటి పరివాహక ప్రాంతాలైన కూడలి, సర్వారం,రాయినికుంట తండా,నర్సింహాపురం,రంగాపురం తండా, ఉర్లుగొండ, ,బోడబండ్లగూడెం రైతులకు చెందిన వరి నీట మునిగి పోయా యి.దీంతో మోతె మండల వ్యాప్తంగా 2500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అధికారుల ప్రాథమిక అంచనా.వరద ప్రవాహంవల్ల విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని రైతులు వాపోతున్నారు. విభలాపురం,గుండ్ల చెరువు,నామవరం పెద్ద చెరువు,రావిపహాడ్ పెద్ద చెరువు,మత్తడి దూకడంతో వాగులపక్కన పైర్లు మునిగికొట్టుకుపోవడమే కాకుండా వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేసింది.గుండ్ల చెరువు వాగు పరిధిలోని విభలాపురం,మామిళ్లగూడెం ,కొత్తగూడెం తదితర గ్రామాలకు వరద తాకిడికి రైతుల పొలాలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి.వాగు సమీపంలో ఉన్న విద్యుత్ మోటార్లు కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామన్నారు.నీటమునిగిన మూడు ఎకరాల పొలం: బొల్లాం ఎలమంచయ్య రైతు,నరసింహాపురంఎన్నడూ లేనివిదంగా కనీవినీ ఎరుగని



వరద రావడడంతో పాలేరు వాగు సమీపలో ఉన్న నా 3 ఎకరల వరి పైరు దెబ్బతిన్నది.నీరు నిలిచిపోవడంతో పొలం కుళ్లిపోయింది.పైరు వేసేందుకు 60వేల రూపాయలు ఖర్చు చేశాను.అధికారులు స్పందించిఆ ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించాల్సిందిగా కోరుతున్నాను.

### కట్ల శ్రీను రైతు,ఉర్లుగొండ:

కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా వరద తాకిడికి 2.15 ఎకరాల వరి పైరు పూర్తిగా మునిగింది.నీరు నిలిచిపోవడంతో కుళ్లిపోతుంది.వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వం ప్రకటించిన సహాయం నష్టపోయిన రైతులందరికీ అందించాలి.

### నష్టపోయిన రైతుల పంట వివరాలు సేకరిస్తున్నాం:

...మండల వ్యవసాయ అధికారిణి అరుణ

మండలంలో 2500 ఎకరాలకు పైగా పంటకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా వేశామని తెలిపారు.పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - నేడు రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఈ నెల తొమ్మిదో తేదీన ఉదయం 10 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో తెలంగాణ బీసీ జన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వము స్థానిక సంస్థలలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 22 శాతం తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేసిందని ఆయన వెల్లడించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కుల గణనతో సంబంధం లేకుండా రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై మరింత విస్తృత చర్చ జరిగే విధంగా తెలంగాణ జన సమితి అనుబంధ బీసీ జన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్ విశ్వేశ్వరరావు హాజరు కానున్నారని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతో పాటు ప్రజాసంఘాల నాయకులను మేధావులను, విద్యావంతులను ఆహ్వానిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

**నూతనకల్,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**

అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని సమత పారా మెడికల్ కాలేజి ఆవరణలో క్లబ్ అధ్యక్షులు లయన్ ఏలేటి నారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు జిల్లా కోఆర్డినేటర్ లయన్ గండూరి కృపాకర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా,విశిష్ట అతిథులుగా క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ లయన్ నూకల వెంకట్‌రెడ్డి , రీజనల్ చైర్మన్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరావులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథి ప్రభాకర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడుతూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధవహించి ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం క్లబ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు పెరుమాళ్ల



వసంతరాణి,షేక్ ముంతాజ్ భాను, షేక్ సైదులు,గికత్తుల రామస్వామి, మొగుళ్ల వెంకనారాయణలను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ బంధు కృష్ణయ్య, కోశాధికారి లయన్ నాగం సుధీర్‌రెడ్డి, క్లబ్ కోఆర్డినేటర్ షేక్ నాగుల్ మీరా,బోర్డ్ఆఫ్ డైరెక్టర్ శాబాది వెంకటరెడ్డి,రాగి బ్రహ్మాచారి, షేక్ యాకుబ్ అలీ,చురకంటి విజయరెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి,కోన గంగరాజు, దీకొండ వీరన్న,బయ్య రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# డిజె ఆపరేటర్లకు ,ఫంక్షన్ హాల్ యజమానులకు నోటీసులు ఇచ్చిన

**నూతనకల్,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఫంక్షన్ హాల్ యజమానులకు,డిజె ఆపరేటర్లకు మండల పోలీస్ అధికారి మహేంద్రనాథ్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ యజమానులు,డిజె ఆపరేటర్లతో పోలీస్ స్టేషన్‌లో మాట్లాడారు.డిజెసౌండ్ సిస్టం ఉపయోగించడంవల్ల కలిగే పర్యవసానాలపై కౌన్సిలింగ్ నిర్వహించి వారికి నోటీసులు జారీ చేసి మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వాయిస్ పొల్యూషన్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ రూల్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం మండలంలోని డిజె ఆపరేటర్లు ,ఫంక్షన్‌హాల్ యజమారులకు నోటీసులు ఇచ్చి నవరాత్రి ఉత్సవాలలో,దుర్గామాత నవరాత్రుల్లో గాని,ఏ ఇతర ఫంక్షన్‌లలో డిజె బాక్స్‌ను పెట్టి నిబంధనలను ఉల్లఘించి ప్రజల ఆరోగ్యాన్ని,ప్రజాశాంతిని దెబ్బతీసేవిదంగా శబ్ద కాలుష్యం చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫంక్షన్ హాల్ యజమానులు,డిజె ఆపరేటర్లు ఉన్నారు.

# మండలంలో ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**నూతనకల్,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.గణనాథుని ఉత్సవ కమిటి సభ్యులు తాము ఏర్పాటు చేసిన మండపాల వద్దకు గణనాథుడిని ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాలు,భజనలు,నృత్యాలు చేస్తూ తీసుకెళ్లి మండలపాల వద్ద గణనాథుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.ఈ ఉత్సవాల్లో తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, మాజి సర్పంచ్ తీగల కరుణశ్రీ ,మాజి ఎంపిటిసి పన్నాల రామ మల్లారెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు,ఉత్సవ కమిటి సభ్యులు,భక్త ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాన్ని ఆదుకోవాలి

**పెన్‌పహాడ్,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మ ండలంలోని పలు గ్రామాలలో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గు రవుతూ జీవనాన్ని సాగి స్తున్నారు. కొందరి ఇండ్లు పాక్షికంగా ధ్వంసం కాగా,మరి కొందరికి గూడు లేకుండా పోయిన పరిస్థితులు ఏర్పడ్డా యి.మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నివాసముంటున్న సద్దల లక్ష్మమ్మ కోటయ్య గౌడ్‌ల మట్టి గోడలతో నిర్మించిన ఇల్లు గురువారం రాత్రి 11:30 సమయంలో కూలిపోయింది.అర్ధరాత్రి కుటుంబ సభ్యులు అందరూ నిద్రలో ఉన్న సమయంలో జరిగిన ఈ సంఘటనతో తీవ్ర భయాంధోళనకు గురయ్యామని వృద్ధ దంపతులు తెలిపారు.ఎడతెగని వానలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయమని ,తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు సహాయం అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. స్థానికులు మాట్లాడుతూ వరుస వానలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదవారిని గుర్తించి వెంటనే ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**పెన్‌పహాడ్,8సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో పలు యూత్ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలలో వినాయక పూజలు ప్రారంభమయ్యాయి.ఉదయం ,సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ప్రసాదాల పంపిణి నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు 9 రోజులు ఘనంగా నర వ్రహిస్తామని తెలిపారు.ఈ పూజల్లో గ్రామాల ప్రజలు,యువత,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుడే సందర్భంగా జర్నలిస్టులను సన్మానించిన అఖిలపక్షం నాయకులు



**ఆలేరు ప్రభాతవార్త:**
ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో జర్నలిస్టు డే సందర్భంగా అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునురి వీరేశం, రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎండి.సలీం తదితరుల ఆధ్వర్యంలో వివిధ సంస్థల సీనియర్ జర్నలిస్టు ఎర్ర జాన్సన్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎండి కురిత్ పాష, హెచ్ఎంటీవీ గుండు మహేందర్, 26 రిపోర్టర్ అరే భాను ప్రసాద్, ఈనాడు రిపోర్టర్ పాప కారి మాధవరెడ్డి, సత్య న్యూస్ రిపోర్టర్ గుండు మధుసూదన్, సుమన్ టీవీ రిపోర్టర్ సీసా సాయి రామ్, వార్త రిపోర్టర్ కూళ్ళ సిద్ధులు, జ్యోతి రిపోర్టర్ వంగారి శివకుమార్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ దూడల సాగర్, ప్రజా సాక్షి రిపోర్టర్ సిరిగిరి సాగర్ క్యూ న్యూస్ రిపోర్టర్ ముల్లక్కుల రవికుమార్, సికే న్యూస్ స్టేట్ ఇన్చార్జి రిపోర్టర్ పోతుగంటి సంపత్ కుమార్, షణ్ముఖ వెలుగు రిపోర్టర్ చింత కింది కృష్ణ, నిజం న్యూస్ రిపోర్టర్ గంగాధరి శ్రావణ్ కుమార్, ప్రజా జ్యోతి మంచన మల్లేశం, జీ టీవీ రిపోర్టర్ జి.మధుసూదన్, టీఆర్ 9 రిపోర్టర్ బైరి విశ్వనాథం, విలేకరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కమిటీ సభ్యులు కామిటికారి అశోక్, బాంబే రవి, మొరిగాడి చంద్రశేఖర్, సముద్రాల సత్యం, కేవీడీ ఉప్పలయ్య, పద్మా సుదర్శన్, చౌడబోయిన కనకయ్య, అంజయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆదరాభిమానాలు అభినందనీయం



**గుండాల ప్రభాతవార్త:**
అనతికాలంలోనే విధి నిర్వహణలో అంకిత భాఇవంతో పనిచేసి ప్రజల ఆదరాభిమానం చూరగొనడం అభినందనీయమని హాజ్ కమిటీ సభ్యులు ఎండి.శరపోద్దిన్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన దాచ శ్రీనివాస్ ఇటీవల తహసిల్దార్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. అలాగే గుండాల పట్టణ ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, ఆర్యవైశ్యుల మండల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు, ఆర్యవైశ్యులు గట్టు సత్యనారాయణ, కొత్త రమేష్, భువనగిరి మల్లేష్, తాడిశెట్టి లింగయ్య, బుక్కా యాదగిరి, సుధాకర్, కొత్త గణేష్, బుక్కా బాల లింగం, తాడిశెట్టి లింగమూర్తి, శ్యామ్, శెట్టి శ్రీనివాస్, సతీష్, బుక్క చందు, కొత్త సంతు, అల్ట్రా మాజీ డైరెక్టర్ ఇమ్మడి దశరథ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, నాయకులు దేవనబోయిన ఐలయ్య యాదవ్, దొడ్డబోయిన నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



## ఘనంగా గణేష్‌నికి ప్రత్యేక పూజలు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండల కేంద్రంలోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బాగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ దాత నందాల సాయికుమార్ స్వాతి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు మల్గ లోకేష్, సింగిరెడ్డి నవీన్ రెడ్డి, జూలికపల్లి సాయి, ఎగ్గిడి క్రాంతి, అనంతుల అజయ్, మల్గ రాకేష్, ఎగ్గిడి కిరణ్, అనంతుల దిలీప్, మార్గం ఉదయ్, కాలనీ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు

**భువనగిరి ప్రభాతవార్త:**



భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో భగత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి భూషబోయిన నరసింహ యాదవ్ ఆధ్వ ర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలి పారు. భగత్ యూత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలకు పైగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులు నల్ల మాల ప్రసాద్ గౌడ్, పాక మహేష్ యాదవ్, సాయి, శివ, కుమార్ గౌడ్, కృష్ణలు పాల్గొన్నారు.

## రావినారాయణ రెడ్డి ఆశయాలను స్ఫూర్తి తీసుకోవాలి

**గుండాల ప్రభాతవార్త:**
భూసంల కుటుంబంలో పుట్టి పెత్తందార్ల వ్యవస్థను వ్యతిరేకించిన పద్మ భూషణ్ అవార్డు గ్రహీత రావి నారాయణ రెడ్డి ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణ రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర మాట్లాడుతూ.. రావి నారాయణరెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెత్తందారు వ్యవస్థను రూపుమాపేందుకు పిడికిలి బిగించిన దీరశాలి, నమ్మిల సిద్ధాంతంకోసం తుది శ్వాస వరకు ఆచరించిన మహానీయులని కొనియాడారు. పద్మభూషన్ అవార్డు గ్రహీత రావి నారాయణ రెడ్డి 700 ఎకరాలను భూమిని భూమిలేని పంచారని, నల్లగొండ పార్లమెంట్ స్థానానికి పిపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేసి అధిక మెజార్టీతో విజయం సాధించారని, తొలి పార్లమెంట్‌నే ప్రధాని నేహ్రూచే సత్కారం పొందారన్నారు. నల్లగొండ నందికొండ ప్రాజెక్ట్, నడికుడి రైల్వే జంక్షన్ తీసుకురావడంలో కీలకపాత్ర పోషించరన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, శ్రీను, ఎసెఫ్, యాదయ్య, పుల్లయ్య, వెంకటయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సన్మానం

### -ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారితో టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ని శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, ప్రమోద్ కుమార్, మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్, కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



## సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లు -గిరిజన కళాశాల వసతి గృహంలో

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి వంట రూమ్, భోజనాలను, తరగతి గదులను సందర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నా సంక్షేమ హాస్టల్ సమస్యలు మారడం లేదేని, సంక్షేమ హాస్టల్లో ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా పూర్తిగా శిధిలా వ్యవస్థలో ఉన్నాయని, అద్దె భవనాలలో కొనసాగతున్నాయని, ప్రభుత్వం స్పందించి సొంత భవనాలు నిర్మించి ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ విద్య, సంక్షేమ హాస్టల్ సంరక్షణకై ఈనెల 25న వేలాది మంది విద్యార్థులతో చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, నాయకులు ప్రశాంత్, సిద్దు, రాకేష్, అఖిల్, నరేష్, పవన్, శ్రీనివాస్, కార్తీక్, నరేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు కురుమ సంఘం రూ.10 లక్షలు విరాళం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



అకాల వర్షాల వల్ల తెలంగాణలో వరదలతో సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదు కునేందుకు కురుమ సంఘం ముందుకు వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి తెలంగాణ కురుమ సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూ.10లక్షలు చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా గణపతి నవరాత్రి మహోత్సవాలు

## వెల్లి విరిసిన ఆధ్యాత్మిక శోభ

నేరేడుచర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ, మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో సాం ప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. వీధి వీధినా గణపతి నవరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. స్థానిక శ్రీకోదండ రామాలయం, గ్రంధాలయం వీధిలో, పాల్వాయి రమేష్ దుకాణం ఆవరణలో, ఎస్ఆర్కె అపార్ట్‌మెంట్, యూనియన్ బ్యాంక్ వీధిలో, ఆటోనగర్‌లో, పద్మావతి వెంచర్‌లోని అపార్ట్‌మెంట్‌లో, చైతన్య పాఠశాల వద్ద, అంజలి స్కూల్, కొణతం కృష్ణారెడ్డి అపార్ట్‌మెంట్, మున్సిపాల్టీ రహదారి, రామాపురం, జాన్ పహాడ్ రోడ్డు, ఫెర్టిలైజర్ దుకాణాల వద్ద తదితర వీధుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఉదయం, సాయంత్రం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఆయా వీధుల్లో, గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో, విద్యుత్ దీపాలతో, పూలమాలలతో అలంకరించి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి వేద మంత్రాలతో గరికె, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, తులసి, మామిడాకు, జాజియాకు, దేవ కాంచనం, జమ్మిఆకు, మాచిపత్రి, వాకుడాకు, మారేడు, గన్నేరు, విష్ణుకాంత, దానిమ్మ, వివిధ రకాల పూలు, పండ్లతో పూజలు చేస్తున్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల మంటపాలతో వీధుల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొని కోలాహలంగా కనిపిస్తుంది.

# ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

## సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంసూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సభల్లో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను భర్తీ చేస్తారని హామీ ఇచ్చారని, రాష్ట్రంలో మూడు వంతుల ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ లేక ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులే పాఠశాలలను పరిశుభ్రం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఆయా గ్రామ పంచాయితీలోని సిబ్బందితోనే ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించారని, కనీసం ఈ ప్రభుత్వమైనా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని కోరారు. బడ్జెట్‌లో లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు స్కావెంజర్లను ఏర్పాటు చేయలేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి, రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారు

## - ఆర్యవైశ్య కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ కాల్వ సుజాత

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



సామాజిక సేవలు అందించడంలో ఆర్యవైశ్యులు అన్ని వేళలా ముందుంటారని తెలంగాణ ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్, టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీమతి కాల్వసుజాత అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ వాసవిభవన్‌లో నిర్వహించిన ఆవోపా సర్వసభ్య సమావేశం, ఆర్యవైశ్య విద్యార్థుల ఆర్థిక సహకారం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పేద వర్గాలకు ఆపన్న హస్తం అందించడంలో ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల పేద ఆర్యవైశ్య విద్యార్థులకు, ఇతర నిరుపేద వర్గాలకు ఆవోపా ఎన్నో ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందిస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా ఉంటున్నారని అన్నారు. హుజూర్‌నగర్ కేంద్రంగా ఆర్యవైశ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య కార్పోరేషన్ ద్వారా పేద ఆర్యవైశ్యులందరికీ సహకారం అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు రూ.4,50,000ల ఉపకార వేతనాలు, 33 మంది ఆర్యవైశ్య పేద మహిళలకు పెన్షన్లు, చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆవోపా పట్టణ అధ్యక్షులు వంగవీటి సతీష్‌కుమార్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఆవోపా నాయకులు కుక్కడపు రామ్మోహన్‌రావు, గెల్లి అప్పారావు, ఒరుగంటి నర్సింహారావు, గెల్లి విద్యాసాగర్, ఒరుగంటి నాగేశ్వరరావు, గుండా రమేష్, చెన్న కేశవరావు, జిల్లా ఆర్యవైశ్య మహిళ విభాగం అధ్యక్షురాలు గీత, వర్తక సంఘం అధ్యక్షులు నీరుమళ్ల నర్సింహారావు, నోముల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి గాయత్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత రైతులను ఆదుకోవాలి

## - ఎకరానికి రూ.25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి

## - సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

అకాల వర్షంతో నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం మండలంలోని అమరవరంలో ఊరకుంట చెరువు కింద నష్టపోయిన బాధిత రైతులతో కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అనేకచోట్ల చెరువులు, కుంటలు తెగి భారీ వరద వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. నష్టం వివరాలను రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించేలా నివేదిక ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. కుంటలను, చెరువులను మరమ్మతులు చేసి దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని కోరారు. రైతులు తేనె ధనయ్య, మైలబోయిన శివ, సిద్దం సైదులు, మధిర సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

## వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంట తండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా, మై హోం ఇండస్ట్రీయస్, శ్రీనగర్ కాలనీ, రెయిన్ ఇండస్ట్రీయస్, ప్రియానగర్ కాలనీ, సువర్ణ కాలనీ, శ్రీవాసవి భవన్‌లలో శనివారం, ఆదివారం వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గణపతి హోమములు, 21 రకాల పత్రితో గరిక పూజ, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, జోషుల శ్రీరామచంద్రమూర్తి, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, విడాల వెంకటేశ్వర్లు పద్మావతి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

నేరేడుచర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణ పెంపొందించడానికి నేరేడుచర్లలో వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంజెఎఫ్ లయన్ కట్టా శ్రీనివాసరెడ్డి సుమారు 300 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా నేరేడుచర్లపట్టణంలో గత 10 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను తగ్గించాలని, దానికి ప్రత్యామ్నాయంగా మనం అందరం పర్యావరణంను పరిరక్షించడానికి మట్టి వినాయక ప్రతిమలను వాడాలనే ఉద్దేశ్యంతో ఉచిత మట్టి వినాయక ప్రతిమలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, కందిబండ శ్రీనివాస్, నాగండ్ల శ్రీధర్, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ సభ్యులు వి.లక్ష్మారెడ్డి, ఎం.వెంకటరెడ్డి, కె.కనకయ్య, సురేష్, బి.అంజయ్య, కె.ఆదిరెడ్డి, కోటేశ్వరరావు, వై.వెంకటరెడ్డి, జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలపై అవగాహన

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో ఎస్‌ఐ సురేష్ అధ్యక్షతన మున్సిపాలిటీ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగారం సిఐ రఘువీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ వినాయకుని మండపాల వద్ద ఏలాంటి డిజెలు వాడరాదని మైక్ సౌండ్ తీసుకునేవారు పర్మిషన్ తీసుకొని వాడుకోవాలన్నారు. మండపాల వద్ద కొత్త వ్యక్తులు కనపడినట్లయితే పోలీసు వారికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. మండపాల వద్ద



మత్తు పానీయాలు వాడరాదని అలాంటి సంఘటనలు ఉన్నట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్, వినాయక మండపం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# నల్లగొండ జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి

*నాగార్జునసాగర్ 08 ప్రభాతవార్త*



టియుడబ్ల్యూజె (ఐజెయు) నల్లగొండ జిల్లా ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శిగా నాగార్జునసాగర్‌కు చెందిన దాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (సూర్య దినపత్రిక) నియమితులయ్యారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా యూనియన్ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దాసిరెడ్డి శ్రీని వాస్‌రెడ్డి మాట్లాడుతూ యూని యన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా నియమించినందుకు గాను ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డిలతో పాటు రాష్ట్ర నాయకులకు, జిల్లాలోని వివిధ పత్రికల సీనియర్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడి నియామకం పట్ల బీఆర్‌ఎస్‌ఎఫ్ హర్షం

*మోత్కూర్ ప్రభాతవార్త:*



టీపీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే మహేష్ కుమార్ గౌడ్ 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి నేడు టీపీసీసీ అధ్యక్షులుగా ఎన్నిక కావడం శుభపరిణామన్నారు. టీపీసీసీ అధ్యక్షుడుగా మహేష్ కుమార్ నియమించిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కుమార్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక నాయకులు గంజి రాములు, లింగాల సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో శనివారం నాడు నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ గ్రామాలలో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు వినాయకులను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జై బోలో గణేష్ మహారాజ్‌కి జై గణపతి బొప్పా మోరియా లడ్డు మిఠాయి జోరియా అంటూ నినాదాలు చేస్తూ యువకులు కేరింతలు ఉత్సాహాలతో పూజలు నిర్వహించారు. గ్రామాలలో తొమ్మిది రాత్రులు మైక్ సౌండ్‌తో వీధులలో నిత్యం పూజలు హారతితో ప్రత్యక్షమవుతాయి. ఏ వీధికి వెళ్లిన ఏ ఊరికి వెళ్లిన గ్రామాలలో గణపతి నామస్మరణతో గ్రామాలలో మారుమోగుతున్నాయి. గణపతి నవరాత్రుల ఉత్సవాల ముందు వరుణ దేవుడు కరుణించి వానలు పడడంతో అనుకున్న దాని కంటే ఎక్కువగా వినాయకులను ప్రతిష్టించారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వినాయకుని మండపాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. గణపతి మండపాల వద్ద వేకువజాము నుండి మైక్ సౌండ్‌తో పూజలు మొదలుకొని రాత్రి వరకు గణపతి నామస్తులతో మారుమోగుతున్నాయి.

# సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

*నాగారం 08 ప్రభాతవార్త*



సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐఎన్‌టియుసి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ ప్రతిక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో ఏస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున ఖర్గేకు ఏఐసిసి తెలంగాణ రాష్ట్రంలో బిసి సామాజిక వర్గానికి చెందిన మహేష్‌కుమార్ గౌడ్‌కు పిసిసి పగ్గాలు అప్పజెప్పడం దేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రజాపాలన అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. బిసి సామాజిక వర్గానికి పిసిసి పగ్గాలు అప్పజెప్పడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. బిసి సామాజిక వర్గానికి పిసిసి పగ్గాలు అప్పజెప్పడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# ప్రపంచాన్ని అభివృద్ధి పరిచేది విద్య మాత్రమే

*మోత్కూర్ ప్రభాతవార్త:*



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం మోత్కూర్‌లో 1994-95 ఎస్సీ బ్యాచ్ వారు మున్సిపల్ కేంద్రంలో యుటిఎఫ్ భవనంలో సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చదువు వెలుగు కార్యకర్త పూర్వ విద్యార్థి బుంగపట్ల యాదయ్య మాట్లాడుతూ.. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య మాత్రమే అని, ప్రపంచంలో దేన్నైనా దొంగిలించవచ్చేమో కానీ విద్యను మాత్రం దొంగిలించలేరు. అక్షరాస్యతను వ్యక్తులు సంఘాలకు అందించడం ఇది పిల్లలోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది, విద్య అనేది చీకటి నుండి వెలుగులోకి వెళ్లే ఉద్యమం అని అన్నారు. విద్య నీడ లాంటిది, దాన్ని మన నుండి ఎవరు వేరు చేయలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రమేష్, కృష్ణ, నరసింహ, వేణు, పాండు, హైమావతి, కవిత, గీత తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తొండ రోడ్డులో గల సిరి ఫ్యామిలి రెస్టారెంట్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాయిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో వినాయక చవితి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు నివాసంలో ప్రతిష్టాపన చేసిన చేసిన గణపతి విగ్రహం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శాగంటి అనసూయ రాములు కుటుంబ సభ్యులు ప్రజలందరికి విఘ్నేశ్వరుడి కరుణ కటాక్షలతో ప్రతి కుటుంబ సుఖ సంతోషాలతలో గడపాలని మహా గణపతిని కోరుకున్నారు.



# సీపీఎం మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

ఈనెల 10న మండల కేంద్రం నుండి ప్రారంభమయ్యే సీపీఎం మోటార్ సైకిల్ యాత్రలో రైతులు స్వచ్ఛందంగా పాల్గొనటగని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని డి.రేపాక గ్రామంలో ఆదివారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. బునాది గాని కాలువను పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి గోదావరి జలాలు త్రాగునీరు, సాగునీరు అందించడమే ఈ యాత్ర ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిత్తలూరి మల్లయ్య, ఎల్లయ్య, శ్రీను, స్వామి పాల్గొన్నారు.



# ఖమ్మంలో వరద బాధితులకు చేయూత

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మోత్కూర్‌కు చెందిన లక్ష్మీ సాయి స్టోన్ క్రషర్స్ (కంకర మిల్) యాజమన్యం పైళ్ల సోమిరెడ్డి, అగమాటి రాంరెడ్డి, ఎదుళ్ల సుధీర్ రెడ్డి, బిట్ల బాబు, ఎడమ నర్సిరెడ్డిలు ఖమ్మం జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా కేశవపురం మండల రాకాసి తండా గ్రామం పూర్తిగా వరదల్లో కొట్టుకుపోగా అక్కడి ప్రజానీకం తినడానికి తిండి లేక ఉండడానికి గూడు సరిగా లేక నిత్యయా స్థితిలో ఉన్న ఎంతోమందికి ఆశ్రయాన్ని కల్పించి రోజుకు రెండుసార్లు భోజన సౌకర్యాన్ని కల్పించారు.



# ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన గుత్తా అమిత్ రెడ్డి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన గుత్తా అమిత్‌రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను తన నివాసంలో శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు అమిత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇటీవల చైర్మన్‌గా నియమితులైనందున అమిత్‌రెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

**వినాయక ఉత్సవాల నిర్వహణకు రూ. 8లక్షల విరాళం....**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో యువకులు ఏర్పాటు చేయనున్న వినాయక ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి రూ. 8లక్షల అందజేశారు. గ్రామానికి వచ్చిన అమిత్‌రెడ్డిని పలు యువజన సంఘాల బాధ్యులు కలిసి వినాయక ఉత్సవాల నిర్వహణ గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఒక్కో యువజన సంఘానికి రూ. 15వేల పై చిలుకు చొప్పున సుమారు 50 యువజన సంఘాల సభ్యులకు రూ. 8లక్షల నగదును చందా రూపంలో నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సహాలు, భక్తి శ్రద్దలతో



జరుపుకోవాలని అన్నారు. వినాయక చవితి అంటే అందరికీ ప్రీతికరమని విఘ్నాలను తొలగించే వినాయకుడికి ప్రతి ఒక్కరు భక్తిభావంతో పూజలు నిర్వహించాలన్నారు. భక్తుల విఘ్నాలను తొలగించడమేకాకుండా వారికి ఆశీస్సులు అందించి కోరికలను నెరవేర్చుతాడన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా దేవేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, జన్నపాల శ్రీను, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దులు మృతి పట్ల ఎమ్మెల్యే కోమటిరెడ్డి దిగ్భ్రాంతి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మేజర్ పంచాయతీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి పితృవియోగం చెందాడు. అతడి తండ్రి ఉప్పల పెద్దులు మృతి చెందిన విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నారాయణపురంలోని లింగస్వామి నివాసానికి చేరుకుని మృత దేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని పలు వార్డుల్లో అవసరమైన ప్రదేశాల్లో నూతన విద్యుత్ స్థంబాలను అదివారం ఏర్పాటు చేశారు. గ్రామంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంబాలను తొలగించాలని, పలుచోట్ల విద్యుత్ స్తంబాలు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవసరమైన ప్రదేశాల్లో నూతన విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి విన్నవించారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్తంబాలను మంజూరు చేయించి, గ్రామంలో అవసరమైన చోట విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది అవసరమైన చోట స్థంబాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. స్థంబాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం, ట్రాన్స్‌కో అధికారులకు ఆపార్టీ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, సింగిల్‌విండో డైరక్టర్ దోర్నాల రామచంద్రం, సీనియర్ నాయకులు బండ అంజయ్య, గోపగోని నర్సింహ, చెరుకు స్వామి, నమ్ముల కృష్ణయ్య, చెరుకు రామలింగం, బుస్సు మధుసూదన్, బొడిగె బాలరాజు, బుస్సు శ్రీనివాస్, అంబాల ప్రవీణ్, చెరుకుపల్లి బాబు, మిద్దెల మధు, బొడిగె ప్రభాకర్, బొడిగె రామకృష్ణ, బడే రవి, కురుమతి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

నడిగూడెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త :

వానాకాలం సీజన్‌లో వరి పంట పెరిగే దశలో ఉందని పిలకలు వేస్తున్నందున ఎలాంటి రసాయన మందులు వాడకుండా అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎం.గోపి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై ఆయన రైతులకు వివరించారు. కుటుంబ ఆరోగ్యం భవిష్యత్తు తరాల ఆరోగ్యానికై పంట ఏపుగా ఆరోగంగా పెరగాలంటే ప్రతి పది రోజులకు ఒకసారి నాలుగు సార్లు జీవామృతం పారించాలని అన్నారు. దీంతో భూ సారం పెరుగుతుందని ఆరోగ్యవంతమైన పంట దిగుబడి వస్తుందని అన్నారు. పంటలో పురుగులు, తెగుళ్ల ఆశిస్తే వేపగింజల కషాయం, ఆకు కషాయం, ఆవుమూత్రం, పుల్లటి మజ్జిగ, కషాయం వంటివి తయారు చేసుకుని సమర్ధవంతంగా నివారించవచ్చునని అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

మునగాల ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్సై క్వార్టర్స్ నందు మునగాల గ్రామానికి చెందిన సేవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ దంపతులు తొలి రోజు పూజలో పీటలపై కూర్చొకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసిన మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో మొదటిరోజు విగ్రహ ఏర్పాటు నుండి చివరి రోజు నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.



అదేవిధంగా పోలీసు వారికి, మండపాల చుట్టుపక్కన ఉన్న స్థానిక ప్రజలకు వాహనదారులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద గణనాథుని ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలు

వలిగొండ ప్రభాతవార్త:



విచ్చల విడిగా వీధికుక్కలు గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో చేలరేగి పోతున్నాయి. శనివారం మండలంలోని గొల్నెపల్లి గ్రామంలో కొన్ని కుక్కలకు పిచ్చిలేసి అదే గ్రామానికి చెందిన పిట్టల మనిషన; భీమగోని చంద్రమ్మపై దాడి చేసి తీవ్రంగా గాయపరుచగా వీరిని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీధి కుక్కలు అధికమవడంతో చిన్న పిల్లలు, మహిళలపై ఒంటరిగా ఉన్నప్పుడు దాడికి పాల్పడుతున్నందున కుక్కల బారినుండి కాపాడాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

# వరదలు కారణంగా జిల్లాలో జరిగిన నష్టం వివరాలను తీసుకోవాలి

ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఇటీవలే కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా జిల్లాలో జరిగిన నష్టం వివరాలను పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని సూర్యాపేట జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన అనితా రామచంద్రన్ అన్నారు. ఆదివారం ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ వర్షాల వలన జిల్లాలో జరిగిన నష్టం వివరాలు తెలుసుకునేందుకు సాయంత్రం జిల్లాకు వచ్చిన సందర్భంగా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక అధికారికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలోని పంచాయతీరాజ్ నీటిపారుదల, వ్యవసాయ శాఖ, మునిసిపల్ విద్య, వైద్య శాఖ, విద్యుత్, రోడ్లు భవనాలు, రెవెన్యూ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డిబ్ల్యూఓ, డిటిడిఒ శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి రైతు వివరాలు, ఇండ్లు కూలిపోయిన బాధితుల వివరాలు, వర్షాల కారణంగా కూలిపోయిన నష్టం సంబంధించిన ప్రభుత్వ ఆస్తుల వివరాలు, రోడ్లు, విద్యుత్, ప్రాజెక్టుల వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం డ్యామేజ్ అయిన ఇళ్ళు, ఇరిగేషన్ సంబంధించి మేజర్, మైనర్ చెరువుల డ్యామేజ్ అయిన వాటి సంబంధించిన వివరాలు, ఆర్ అండ్ బి, ఈఈపిఆర్, మున్సిపల్, వ్యవసాయ, విద్యుత్ శాఖలకు సంబంధించిన పూర్తి నష్టం వాటిల్లిన వివరాల ప్రతి పాదనలు పంపాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బియస్ లత, ఆర్‌డివోలు వేణు మాదవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసు, సిఈవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్ మృతి

-మొదటి నుండి చివరి వరకు కాంగ్రెస్‌లోనే ఉన్న కాసుల వీరమల్లు



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం బేగంపేట మాజీ ఉపసర్పంచ్ కాసుల వీరమల్లు మృతి చెందాడు. గ్రామస్తాయిలో రాజకీయ నాయకుడిగా ఉంటూ మొదటి నుంచి చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, గ్రామ ఉపసర్పంచ్ గాను పనిచేసి, గ్రామస్తులతోటి పార్టీల కతీతంగా అందరితో కలిసిపోయి కలిసిమెలిసి ఉండిన కాసుల వీరమల్లు ఆదర్శనీయుడని పలువురు కొనియాడారు. ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యలకు సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎంపీటీసీ సభ్యులు భోగ హరినాధ్ పరామర్శించారు.

# 9 నెలల పాలనలో విఫలమైన ప్రభుత్వం

## - రైతు భరోసా వెంటనే ప్రారంభించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా ఋణమాఫీ విషయంలో ప్రభుత్వం ఏమనుకుంటుంది ఏం చేద్దాం అనుకుంటుంది ఎంతవరకు ఋణమాఫీ చేస్తారు ఒక స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. క్యాబినెట్ మంత్రులు పూటకో మాట పొంతన లేని సమాదానాలు వారానికో మాట రోజుకో మాట ముఖ్యమంత్రిది ఓ మాట చెప్పాల్సిన పరిస్థితి ఉందని రాష్ట్ర క్యాబినెట్‌లో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. రైతుల ఋణమాఫీ విషయంలో అట్టర్ ప్లాప్ అయిన ప్రభుత్వం రైతాంగాన్ని గందరగోళ పరిస్థితులలోకి నెట్టేసిందని అన్నారు. ముఖ్యమంత్రికి మంత్రులకు సరియైన అవగాహన లేకపోవడమే ప్రతి విషయంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎద్దేవా చేశారు. రైతు ఋణమాఫీ 49 వేల కోట్లు చెప్పి మళ్ళీ దాన్ని 31 కోట్లు అని మరోసారి చెప్పి బడ్జెట్లో 26వేల కోట్లు పెట్టామని ఇప్పటివరకు 18 వేల కోట్లు రిలీజ్ చేశామని చెప్పి ఇప్పటివరకు పదివేలు కోట్లు కూడా చేర్చలేదని తెలియజేశారు. బ్యాంకుల నుండి సమాచారం తీసుకుని రైతులను మోసం చేయడం కొరకు అగ్రికల్చర్ అధికారును కలవాలని బ్యాంకులను కలవాలని కలెక్టర్‌ను కలవాలని మళ్లీ ఇప్పుడు మీ ఊరికి పంపిస్తామని రాష్ట్రంలో ఉన్న రైతులకు ఒక స్పష్టత లేకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రైతులను మోసం చేసిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు మోసం చేయాలని చూస్తుందని ఇంతకంటే దుర్మార్గమైన ప్రభుత్వం ఇంకోటి ఉండదని అన్ని రంగాల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని 2014 కంటే ముందు ఏ పరిస్థితి మళ్ళీ తీసుకొచ్చారని ముఖ్యమంత్రి స్థాయి నుండి మంత్రుల వరకు వ్యక్తిగత సంపాదన మీద పద్దారని ప్రజలకు సేవలు అందించాలన్న ఆలోచనలో ఏ ఒక్కరూ లేరని అన్నారు. ఋణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం ఒక స్పష్టత తీసుకోవాలని రైతులకు క్లారిటీ ఇవ్వాలని మిమ్మల్ని నమ్మి 2 లక్షల ఋణమాఫీ చేస్తారని 15000 రైతు భరోసా ఇస్తారని నమ్మి రాష్ట్ర రైతులు మొత్తం మీకు ఓట్లు వేసి అవకాశమిచ్చారని మిమ్మల్ని గెలిపించిది రాష్ట్ర రైతాంగమే అన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు, రెండు లక్షల ఋణమాఫీ చేసే ఆలోచన ఉందా లేదా రాష్ట్ర ప్రభుత్వ స్పష్టత ఇవ్వాలని వానాకాలం వచ్చే సమయం వచ్చిన రైతు బంధు లేదు రైతు భరోసా లేదు వెంటనే రైతు భరోసా ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, ఆదిలాబాద్ చాలాచోట్ల లక్షలాది పంట నష్టం అయ్యిందని పెట్టుబడి సాయం ఇవ్వక ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. వరద బాధితుల విషయంలో ప్రజలు అధికారులు నాయకులు నుండి ఏ సహాయం అందలేదని తెలిపినట్లు తెలియజేశారు. ప్రభుత్వానికి సోయి ఉందా ముందస్తు ప్రణాళిక లేక మీ సోమరితనంతో వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ ఊహా చేయలేకపోయారని మండిపడ్డారు. ప్రతిపక్షంగా మా పాత్ర మేము పోషిస్తుంటే మాకు ఆటంకాలు కలిగిస్తున్నారని తెలియజేశారు.

# తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

## - ఎఐజీడీఎస్యు సర్కిల్ సెక్రెటరీ జయరాజు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*




గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆలిండియా గ్రామీణ డాక్ సెవక్స్ యూనియన్ నిరంతరం ఉద్యమిస్తుందని ఎఐజీడీఎస్యు రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎఐజీడీఎస్యు సూర్యాపేట డివిజన్ 5వ ద్వైవార్షిక సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎఐజీడీఎస్యు పోరాడుతుందన్నారు. ఎఐజీడీఎస్యు పోరాడుతుందన్నారు. ఎఐజీడీఎస్యు పోరాటంతో గతంలో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని పరిష్కారం కానీ సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. కేంద్ర ప్రభుత్వం 2026లో ప్రవేశపెట్టే 8వ వేతన సంఘంలో గ్రామీణ తపాల ఉద్యోగులను చేర్చాలన్నారు. తపాల ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యంతో పాటు హెల్త్‌కార్డులు అందించాలన్నారు. ఎన్నో యేళ్లుగా ఉద్యోగం చేస్తున్న తపాల ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం ఎఐజీడీఎస్యు ఆధ్వర్యంలో గ్రామీణ తపాల ఉద్యోగులంతా ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సూర్యాపేట డివిజన్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి తపాల శాఖ ఔన్నత్యాన్ని చాటాలని దీనికి ప్రతి ఒక్క జిడిఎస్ ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. ఏఐటియుసి శ్రీ సెక్రటరీ ఏ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రతి ఒక్క సంఘం కలసి పనిచేయాలని తెలిపారు. అనంతరం ఎఐజీడీఎస్యు సూర్యాపేట డివిజన్ కమిటీ అధ్యక్షులుగా చలిగంటి పుల్లయ్య, కార్యదర్శిగా జి. నాగరాజులతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యుజిడిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ట్రెజరర్ మల్లయ్య, ఐజీడీఎస్యు ఉపాధ్యక్షులు మగత, మిధున్, శ్రవణ్ కుమార్, దివ్య, కరుణాకర్, రామనర్సయ్య, బీక్షం తదితరులు ఉన్నారు.

# యుద్ధప్రాతిపదికన వంతెన మరమ్మతులు పనులు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రత్యేక చొరవతో మాజీ సర్పంచ్ గుండా నరేందర్‌గౌడ్ అధ్వర్యంలో మరమ్మతులుపనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నట్లు తెలిపారు. గత కొన్నాళ్లుగా వంతెనపై రాకపోకలు సాగించేందుకు అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పరిస్థితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో అయన ప్రత్యేకంగా నిధులు కేటాయించి మరమ్మతు పనులను యంత్రాలతో నిరంతరంగా చేపడుతున్నారు. అదే విధంగా రైతులు వెళ్లేందుకు రహదారి మరమ్మతుల పనులను చేపడుతున్నట్లు తెలిపారు. రహదారులు కొట్టకపోవడంతో దాని పరిధిలో గుంతలను పూడ్చారన్నారు. దీంతో పరిసర గ్రామాల ప్రజల, రైతులు బాధలు తీరనున్నట్లు తెలిపారు.



# కూలిన ఇండ్లను పరిశీలించిన తహసిల్దార్

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని చౌళ్ళరామారం, కోటమర్తి, కంచనపల్లి, గోవిందపురం గ్రామాల్లో కూలిన ఇండ్లను శనివారం తహసిల్దార్ శేషగిరిరావు, మండల పరిషత్ అధికారి శంకరయ్యతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండొద్దని ప్రజలకు సూచించారు. 9 ఇండ్లు కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. ఇల్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామన్నారు. ఆయన వెంట పీఆర్ ఏఈ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు ఉపేందర్, రమేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# పెన్నాసిమెంట్ కర్మాగారం ఎదుట కార్మికుల అందోళన

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం గణేష్‌పహాడ్‌లోని పెన్నాసిమెంట్ కర్మాగారం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులను ఇష్టారాజ్యంగా బదిలీ చేస్తున్నారని, పనులకు రాకుండా అడ్డుకుంటున్నారని, గ్రామాభివృద్దిలో చిన్న చూపు చూస్తున్నారంటూ డిసిసి కార్యదర్శికుర్రా నాగునాయక్ అధ్వర్యంలో కార్మికులు గ్రామస్తులు కర్మాగారం గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఇటీవల పెన్నా సిమెంట్ కర్మాగారాన్నిఅదానీగ్రూప్ కంపెనీ టేక్ ఓవర్ చేసుకుంది. ఈ నేపథ్యంలో నూతన యాజమాన్యం తమ గ్రామానికి చెందిన కార్మికులను ఇతర ప్రాంతాలకు ఇష్టారాజ్యంగాబదిలీ చేస్తున్నారని, కొంతమంది కార్మికులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే పనుల నుండి తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కర్మాగారం ఎదుటఅందోళన నిర్వహించారు. ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌తో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా నాగునాయక్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని అభివృద్ధి చేయడ ంలో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నారని, కార్మికుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుం దన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం కోసం విలువైన తమ భూములను అప్పగి ంచామని, కర్మాగారం కాలుష్యానికి తమ గ్రామస్తులే బాధితులు అవుతు న్నారన్నారు. సమాచారం అంద ుకున్న వాడపల్లి పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌లు ఫ్యాక్టరీ వద్దకు చేరుకొని,కార్మికులు, గ్రామస్తుల డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాజమాన్యంతో సమావేశాన్ని నిర్వహించారు. న్యాయమైన కార్మికుల గ్రామస్తుల కోరికలు తీర్చాలనిమేనేజ్‌మెంట్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ సుబ్బులక్ష్మణ్ గ్రామస్తుల కార్మికుల డిమాండ్‌లు రాతపూర్వకంగా అందజేస్తే, హెడ్ అఫీస్‌కు పంపి, యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమావత్ సైదా, రమావత్ జేత్యా, సైదా, చలపతితదితరులు పాల్గొన్నారు.

